


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 14-10-2024 | సంపుటి - 21 | సంచిక -179 | రూ : 4 | పేజీలు: 8


## జాతీయ రహదారిపై వాహనాల వరద



- టోల్ ప్లాజాల వద్ద భారీగా బారులు.. పంతంగి, కేతేపల్లి వద్ద కిక్కిరిసిన వాహనాలు
- హైదరాబాద్‌కు జనం తిరుగుపయనం
- దసరా పండుగ ముగియడంతో నగరానికి
- రాష్ట్రవ్యాప్తంగా వైభవంగా దసరా పండుగ

దసరా పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకొన్నారు. శనివారం ఊరూరా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శమీ పూజలతోపాటు బొడ్రాయి, గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేసి జమ్మిచెట్టును దర్శించుకున్నారు. జమ్మి ఆకును సేకరించి ఒకరికొకరు పంచుకొని అలయ్ బలయ్ తీసుకున్నారు. పాలపిట్టను తిలకించి పరవశించిపోయారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా తరువాయి 2లో

## విద్రోహచర్య కారణంగానే భాగమతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం !

- పట్టాలపై మాయమైన బోల్ట్‌లు, పట్టాలను సుత్తితో మోదిన గుర్తులు
- ఘటనాస్థలిలో దర్యాప్తు మొదలెట్టిన రైల్వే అధికారులు

2లో



న్యూఢిల్లీ: తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాలో అక్టోబర్ 11న జరిగిన మైసూర్‌దర్భంగా భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం వెనుక విద్రోహుల కుట్ర దాగి ఉందని ముగ్గురుసభ్యుల రైల్వే సాంకేతిక బృందం అనుమానాలు వ్యక్తంచేసింది. ప్రమాదం జరిగిన చోట పట్టాలకు ఎలాంటి బోల్ట్‌లు లేకపోవడం, పట్టాలను ఎవరో బలవంతంగా అపసవ్య దిశలోకి సుత్తితో కొట్టిన గుర్తులు ఉన్నట్లు తెలుస్తోంది. 15 బోగీలు పట్టాలు తప్పిన ఈ ఘటనలో తొమ్మిది మంది గాయపడిన విషయం తెల్సిందే. సవ్యదిశలో నేరుగా వెళ్లాల్సిన రైలు లూప్‌లైన్‌లోకి హఠాత్తుగా వచ్చి ఆగి ఉన్న గూడ్సు రైలును ఢీకొనడంతో అనుమానాలు ఎక్కువయ్యాయి. దీంతో రైల్వే సిగ్నల్, టెలికం, ఇంజనీరింగ్, ఆపరేషన్స్ బృందం ఆదివారం కవరపేట స్టేషన్‌లోని తరువాయి 2లో

## ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ దారుణ హత్య



- ముసుగులు ధరించి దుండగుల కాల్పులు
- తమ పనేనన్న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్
- ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- హుటాహుటిన దవాఖానకు సల్మాన్

ముంబై, అక్టోబర్ 13 : ఎన్సీపీ(అజిత్ పవార్ వర్గం) సీనియర్ నేత, బాంద్రా మాజీ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీ దారుణ హత్యకు గురయ్యారు. శనివారం ముంబయి బాంద్రాలోని ఆయన కుమారుడు, ఎమ్మెల్యే జీశాన్ సిద్ధిఖీ కార్యాలయం వద్ద ఈ ఘటన జరిగింది. దసరా సందర్భంగా కార్యాలయం బయట కొందరు టపాసులు కాలుస్తుండగా ముఖానికి గుడ్డలు కట్టుకుని బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండుగులు తుపాకులతో కాల్పులు జరిపారు. ఒండెకు తూటా తగలడంతో గాయపడిన సిద్ధిఖీ తరువాయి 2లో

## నేడు గ్రూప్1పై హైకోర్టు తీర్పు



హైదరాబాద్, అక్టోబర్ 13 : గ్రూప్1 ప్రిలిమ్స్‌కు సంబంధించి దాఖలైన పలు కేసులపై హైకోర్టు తుది తీర్పును సోమవారం వెలువరించనున్నది. ఆయా కేసుల్లో ఇప్పటికే విచారణను పూర్తిచేసిన హైకోర్టు తీర్పును సోమవారానికి రిజర్వు చేసింది. ఈ తీర్పు ఎవరికి అనుకూలంగా వస్తుందోనన్న ఉత్కంఠ నెలకొన్నది. గ్రూప్1 ప్రిలిమ్స్ ఫైనల్ 'కీ'లో తప్పులున్నట్టు తాము ఆధారాలతో సహా కోర్టుకు సమర్పించామని, కాబట్టి తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని అభ్యర్థులు భావిస్తున్నారు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదని, వికీపీడియా, గూగుల్ ఆధారంగా ఫైనల్ 'కీ'ని రూపొందించామని టీజీపీఎస్సీ హైకోర్టుకు తెలపడం వంటి అంశాలు తమకు అనుకూలంగా మారతాయని అభ్యర్థులు అంచనా వేస్తున్నారు.

తరువాయి 2లో

## బూస్టర్ క్యాచ్ సక్సెస్

- స్టార్‌షిప్ ఐదో బూస్టర్ ప్రయోగపరీక్ష సక్సెస్
- బూస్టర్‌ను విజయవంతంగా ఒడిసిపట్టిన లాంఛర్ చేతులు



2లో

బోకా చినా(అమెరికా): అగ్రరాజ్యం అమెరికాలో అంతరిక్ష ప్రయోగాల్లో మరో ఇంజనీరింగ్ అద్భుతం చోటుచేసుకుంది.

రాకెట్‌ను నింగిలోకి పంపించాక బూస్టర్‌ను మళ్లీ వినియోగించుకునేందుకు సాయపడే కొత్తరకం సాంకేతికతను అంతరిక్షరంగ సంస్థ స్పేస్ఎక్స్ విజయవంతంగా పరీక్షించింది. ప్రయోగవేదిక నుంచి రాకెట్‌తోపాటు నింగిలోకి దూసుకెళ్లిన బూస్టర్ తిరిగి యథాస్థానానికి ఎగిరొచ్చిన ఘటనకు దక్షిణ టెక్సాస్‌లోని స్టార్‌బేస్ ప్రయోగవేదిక సాక్షిగా నిలిచింది. అమెరికా స్థానికకాలమానం ప్రకారం తరువాయి 2లో

## సీఎం రాకతో మురిసిన 'కొండారెడ్డిపల్లి'

- దసరా పండుగను స్వగ్రామంలో జరుపుకున్న రేవంత్రెడ్డి- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- బతుకమ్మలు, బోనాలు, పూలతో.. సీఎంకు స్వాగతం



మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ వంగూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఎనుముల రేవంత్రెడ్డి మొదటిసారిగా ఆయన స్వగ్రామమైన నాగర్కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి శనివారం విచ్చే యడంతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో ఉప్పొంగి పోయారు. దసరా పండుగకు స్వగ్రామంలో జరుపుకోవడం కోసం ప్రతి ఏడాది రేవంత్రెడ్డికి కొండారెడ్డిపల్లికి వస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సీఎం అయ్యాక ఇప్పటివరకు ఆయన స్వగ్రామానికి రాలేదు. శనివారం ప్రత్యేక హెలీకాప్టర్లో కొండారెడ్డిపల్లికి చేరుకున్న సీఎంకు గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు.. బతుకమ్మలు, బోనాలు, గజమాలతో పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అనంతరం రేవంత్రెడ్డి అందరినీ పలకరిస్తూ ముందుకు కదిలారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో రూ.72 లక్షలతో నిర్మించిన కొత్త పంచాయతీ భవనాన్ని ప్రారంభించి మామిడి మొక్కను నాటారు. రూ.55లక్షలతో అత్యాధునికంగా నిర్మించిన అమర జవాను యాదయ్య స్మారక గ్రంథాల తరువాయి 2లో

## ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

- నిమ్స్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస
- వెంటాడిన కేంద్రం.. 9 ఏండ్లు కారాగారం
- 90% వైకల్యమున్నా కనికరించని ప్రభుత్వం
- అర్బన్ నక్సల్ ముద్ర.. గత మార్చిలో నిర్దోషిగా
- మృతికి పలువురు ప్రముఖుల సంతాపం
- నేడు అంతిమ యాత్ర, 'గాంధీ'కి పార్థివదేహం




హైదరాబాద్, అక్టోబర్ 13: అణచివేతల ఆనవాళ్లను అడుగడుగునా ధిక్కరించిన ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ గోకరకొండ సాయిబాబా (జీఎన్ సాయిబాబా) తన వీల్ చెయిర్‌కు శాశ్వత సెలవు ప్రకటించారు. 'నేను చావును నిరాకరిస్తున్నాను' అని ఏనాడో ప్రకటించిన ఆయనను చివరికి మృత్యు వు అణువణువూ ఆక్రమించింది. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సాయిబాబా (57) హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం కన్నుమూశారు. ఆయనకు భార్య వసంత, కుమార్తె మంజీరా ఉన్నారు. సాయిబాబాకు గత నెల 28న ఆపరేషన్ జరిగింది. గాల్ బ్లాడర్‌ను (పిత్తాశయాన్ని) తొలగించి స్టంట్ వేసిన చోట చీము పట్టడంతో తీవ్రమైన పొత్తికడుపు నొప్పి, హైఫీవర్‌తో బాధపడ్డారు. వైద్యులు చీమును తొలగించినప్పటికీ సాయిబాబా పరిస్థితి మరింత క్షీణించిందని, డాక్టర్లు ఎంత ప్రయత్నించినా కోలుకోలేకపోయారని ఆయన భార్య తెలిపారు. పేద రైతు కుటుంబంలో జన్మించి ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో 1967లో పేద రైతు కుటుంబంలో పుట్టిన సాయిబాబా పోలియో వ్యాధి

తరువాయి 2లో

## భిన్న వాతావరణంతో ప్రజల ఉక్కిరిబిక్కిరి

- ఉదయం ఎండ, సాయంత్రం వర్షం, రాత్రి ఉక్కపోత
- గ్లోబల్ వార్మింగ్, క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వైవిధ్య వాతావరణం



హైదరాబాద్,అక్టోబర్ 9: డిఎస్సీలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో నగరంలో ఆందోళనకు దిగిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ 2లో

# జాతీయ రహదారిపై వాహనాల వరద

(మొదటిపేజీ తరువాయి)

రావణ వధ కార్యక్రమం నిర్వహించారు. కాగా, దసరా పండుగ నేపథ్యంలో వరుస సెలవులు రావడంతో హైదరాబాద్ నుంచి ఏపీ రాష్ట్రంతోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి తిరిగి పయనమైన వాహనాలతో ఆదివారం రహదారులు కిక్కిరిసిపోయాయి.

వివిధ టోల్ ప్లాజాల వద్ద వందల సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. పలుటోట్ల అదనపు కౌంటర్ల ద్వారా పంపించినా.. వాహనాల రద్దీ మరీ ఎక్కువగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఉదయం నుంచే వాహనాల రాకపోకలు పెరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో, నల్లగొండ జిల్లా కేతేపల్లి టోల్‌గేట్ వద్ద వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పంతంగి టోల్‌గేటు వద్ద 16 గేట్లకుగాను 10 గేట్ల ద్వారా హైదరాబాద్ వైపు వాహనాలను పంపించారు. సాధారణ రోజుల్లో 30 నుంచి 35వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుండంగా దసరా పండుగ నేపథ్యంలో 50వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగించినట్లు టోల్‌గేట్ నిర్వాహకులు తెలిపారు.

**గూడూరు వద్ద కిలోమీటరుపైగా..**

బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద కిలోమీటరు పైగా వాహనాలు బారులు తీరాయి. కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ శివారులో ఉన్న టోల్‌ప్లాజా వద్ద వాహనాల సంఖ్యకు అనుగుణంగా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు అర కిలోమీటర్ మేర నాలుగు లేన్లతో బారులు తీరాయి. ఆదివారం 35 వేల నుంచి 40 వేల వాహనాలు రాకపోకలు సాగించాయని సిబ్బంది తెలిపారు.

నార్కట్‌పల్లిఅద్దంకి రాష్ట్ర రహదారిపై ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామం వద్ద రాజీవ్ రాహదారిపై ఉన్న టోల్‌గేట్ వద్ద ఆదివారం కిలోమేటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద ఆదివారం సాయంత్రం సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో వాహనాలు నిలిచిపోయాయి.

**ఖాళీగా హైదరాబాద్ రోడ్లు..**

హైదరాబాద్ నగరంలో నిత్యం ట్రాఫిక్ రద్దీతో నరకప్రాయంగా ఉండే రోడ్లన్నీ గత రెండు రోజులుగా వెలవెలబోయాయి. పట్నం, పల్లెకు వెళ్లడంతో హ్యాంగవుట్ స్పాట్స్ సహా అన్నీ కళతప్పాయి. శనివారమంతా పండుగ సంబరంతో అలిసిన నగర జనం, ఆదివారం ఆ అలసట తీర్చుకోవడానికి ఎక్కువగా ఇళ్లకే పరిమితమయ్యారు. వరుస సెలవులతో ఏపీ, తెలంగాణకు పెద్ద సంఖ్యలో నగరవాసులు తరలివెళ్లడంతో వారాంతంలో కూడా హోటళ్లు, రెస్టారెంట్లలో ఆక్యుపెన్సీ కూడా తగ్గింది. ఈ మధ్యకాలంలో నగరంలో ఇంత తక్కువ ట్రాఫిక్ రద్దీని తాము చూడలేదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. అయితే, తెలంగాణ జిల్లాల నుంచి సాయంత్రం బయలు దేరిన నగరవాసులు అర్ధరాత్రి తరువాత ఇంటికి చేరుకోవడం కనిపించింది.

# నేడు గ్రూప్-1పై హైకోర్టు తీర్పు

గ్రూప్1పై హైకోర్టులో 15కుపైగా కేసులు ఉన్నాయి. వీటిలో ఫైనల్ 'కీ'పై వేసిన కేసు అత్యంత కీలకమైనది. వీటితోపాటు ఎస్టీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో33పై దాఖలైన కేసు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి 503 పోస్టులు, కొత్త నోటిఫికేషన్‌లో అదనంగా చేర్చిన 60 పోస్టులకు కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికి అవకాశం ఇవ్వాలన్న అంశంపై వేసిన కేసు, హైకోర్టు మళ్లీ రీ ఎగ్జామ్ నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో, పాత నోటిఫికేషన్‌ను రద్దుచేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంపై వేసిన కేసులపై కూడా తీర్పు రానున్నది. ఈ నెల 16న రిజర్వేషన్లపై వేసిన మరో మూడు కేసులు సైతం హైకోర్టు ముందు విచారణకు రానున్నాయి.

**21 నుంచి గ్రూప్-1 మెయిన్స్**

ఈ నెల 21 నుంచి 27 వరకు గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉన్నది. అయితే, ఫైనల్ 'కీ'తో పాటు మరికొన్ని కేసులు మెయిన్స్‌కు ఆటంకంగా నిలుస్తున్నాయి. గ్రూప్1పై ఉన్న కేసులు తేలే దాకా పరీక్షలను నిర్వహించొద్దని అభ్యర్థులు కోరుతున్నారు. అంతవరకు ఈ నెల 21 నుంచి జరగాల్సిన పరీక్షలను వాయిదావేయాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ టీజీపీఎస్సీ మాత్రం పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నది. ఒకవేళ కోర్టు తీర్పు అభ్యర్థులకు అనుకూలంగా వస్తే మాత్రం, గ్రూప్1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేసే అవకాశం ఉంటుంది. కోర్టు తీర్పుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి కమిషన్‌కు కొంత సమయం పడుతుంది.

**నేడు హాల్‌టికెట్ల విడుదల**

గ్రూప్1 మెయిన్స్ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేయనున్నది. అభ్యర్థులు సోమవారం నుంచే తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పరీక్షకు ఒకరోజు ముందు అంటే ఈ నెల 21 వరకు హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ నెల 21 నుంచి 27 వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులను మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పరీక్షాకేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు 31,382 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.

# సీఎం రాకతో మురిసిన 'కొండారెడ్డిపల్లి'

(మొదటిపేజీ తరువాయి)

వ్యాయామశాల పనులకూ సీఎం శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయంకు చేరుకున్న ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో పూజారులు స్వాగతం పలకగా... స్వామి వారి దర్శించుకున్నారు. దసరా పండుగ సందర్భంగా శనివారం సాయంత్రం గ్రామశివారులోని జమ్మిచెట్టు దగ్గరికి చేరుకొని పూజలు నిర్వహించి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి దసరా పండగను స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి రానున్న ఆయన వెంట నాగర్కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్కర్నూల్ ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, స్థానిక ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు. అధికారులు, పోలీసుల అత్యుత్సాహంపై గ్రామస్తుల ఆగ్రహం గ్రామంలో పుట్టి, తమ మధ్య పెరిగి.. సీఎం హొదాలో రేవంత్ రెడ్డి.. కొండారెడ్డిపల్లికి రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కాగా, గ్రామస్తులు సీఎం వద్దకు వెళ్లి విజయదశమి శుభాకాంక్షలు తెలుపుదామనుకున్న స్థానికులకు నిరాశేమిగిలింది. సీఎంను కలవడం కాదుకదా.. కనీసం దూరం నుంచైనా చూడటానికి పోలీసులు అనుమతించలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ముందు అతివినయం ప్రదర్శిస్తూ తమను దూరంగా నెట్టి వేశారని కొంతమంది గ్రామస్తులు తెలిపారు. విలేకరులకూ ఎంట్రీ పాస్లు ఇవ్వకపోవడంపై మీడియా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

# దిక్కున్నచోట చెప్పుకోండి

- పండుగ పూట గ్రామస్థులపై పంచాయతీ కార్యదర్శి ఆగ్రహం
- వీధి లైట్లు వెలగడం లేదని ఫిర్యాదు చేయడమే పాపం
- నాయకులతో ఒత్తిడి తెచ్చే ప్రయత్నం
- జంకకపోవడంతో సిబ్బందితో తిట్ల పురాణం
- అధ్వానంగా హరితహారం.. డంపింగ్‌యార్డు నిర్వహణ
- విచారణ జరిపితే సంచలన విషయాలు బయటకు వస్తాయని ఆరోపణలు





అందోలు : పండుగపూట ఓ పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులపై ఆగ్రహోద్రుడయ్యాడు. తమ వీధిలో లైట్లు వెలగడం లేదని ఫిర్యాదు చేయడమే వారు చేసిన పాపం. రెండ్రోజులుగా వార్డు వాసులు, మాజీ వార్డు మెంబర్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఉన్నతాధికారులకు విన్నవించడంతో ఆగ్రహానికి గురైన పంచాయతీ కార్యదర్శి సమస్యను పరిష్కరించాల్సిందిపోయి ప్రజల మీదనే ఫైర్ అయ్యారు. సంగారెడ్డి జిల్లా అందోలు మండలంలోని పలు గ్రామాల్లో వీధి లైట్లు వెలగకపోవడంతో పండుగ రోజు కూడా అంధకారం నెలకొంది. ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. మండలంలోనే పెద్ద గ్రామమైన దాకూరులో దసరా పండుగరోజు పలు వీధుల్లో లైట్లు వెలగలేదు. బతుకమ్మ పండుగ రోజు హైమాస్టు లైట్లకు బదులుగా ఎక్కువ కరెంటును వినియోగించే పాతకాలం నాటి పెన్సిల్ లైట్లను ఏర్పాటు చేయడంతో కంట్రోల్ స్విచ్ పాడైంది. దీంతో గ్రామంలోని 7వ వార్డు పరిధిలో లైట్లు వెలగలేదు. అదే వీధిలో దుర్గా మండపం ఏర్పాటు చేయడంతో పూజలు నిర్వహిస్తున్నారు. ప్రజలు దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ముందు రోజు భారీ వర్షం పడడంతో లైట్లు లేక వృద్ధులు ఇబ్బంది పడుతుండడంతో వార్డు ప్రజలు ఓకరోజు ముందు నుంచే పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసినా పట్టించుకోలేదు. గతంలో పండుగపూట గొడవలు జరిగిన చరిత్ర ఉండడంతో వార్డు సభ్యులు భయంతో లైట్లు వేయాలని పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయడానికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు. మాజీ వార్డు సభ్యులు సైతం ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో ఓ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉన్నతాధికారులకు వాట్సాప్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహించిన పంచాయతీ కార్యదర్శి 'నాపైనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారా? మీరెవరికి చెప్పుకున్నా నాకు భయం లేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని' కొందరు గ్రామస్థులకు ఫోన్‌చేసి ఆగ్రహం వ్యక్తం చేశాడు. తనకు అనుకూలంగా ఉండే లోకల్ లీడర్లతో యువజనం సంఘం సభ్యులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. వారు భయపడకపోవడంతో పంచాయతీ సిబ్బందిని ఆదివారం ఉదయం వార్డుకు పంపించి తిట్టించారు. 'ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారా.. మీ వీధిలో ఎప్పటికీ లైట్లు వేయం.. దిక్కున్నచోట చెప్పుకోండని' లైట్లు వేసే సదరు ఉద్యోగి దురుసుగా మాట్లాడారని వార్డు వాసులు వాపోయారు. వీధి లైట్లు రావడం లేదని ఫిర్యాదు చేస్తే భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు వాపోయారు. ఇలా చేస్తే గ్రామంలో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఇదే కార్యదర్శి గతంలో గ్రామసభలు నిర్వహించకుండానే నిర్వహించినట్టు వార్డు సభ్యులతో సంతకాలు చేయించుకునేవాడని ఆరోపణలున్నాయి. గ్రామంలో హరితహారం మొక్కల పెంపకం కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని, గత రెండేళ్లలో నాటిన ఒక్క మొక్క కూడా బతకలేదని ఆరోపణలున్నాయి. డంపింగ్‌యార్డు నిర్వహణ కూడా అధ్వానంగా ఉందని, లక్షలు ఖర్చు చేసి నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌ను ఒక్కరోజు కూడా వాడలేదని ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపడితే అన్ని విషయాలు బయటకు వస్తాయని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విద్రోహచర్య కారణంగానే భాగమతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం !

(మొదటిపేజీ తరువాయి)

విద్రోహచర్య కారణంగానే భాగమతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదం !

ఘటనాస్థలిలో దర్యాప్తు మొదలెట్టింది. ''రైల్వేపట్టాల ఇంటర్లాకింగ్ వ్యవస్థలోని భాగాలను విడదీశారు. వీటి గురించి బాగా అవగాహన ఉన్న ఆగంతకులే ఈ పని చేశారు. ఇటీవల కవరపేట స్టేషన్ సమీపంలో ఇలాంటి దుశ్చర్యకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఇక్కడ మాత్రం సఫలమయ్యారు. ఘటన జరగడానికి నాలుగు నిమిషాల ముందే ఇదే పట్టాల మీదుగా ఒక రైలు వెళ్లింది. అది వెళ్లి మైసూర్ దర్భంగా రైలువచ్చేలోపే బోల్ట్‌లు, విడిభాగాలు విడతీశారు'' అని అధికారులు వెల్లడించారు. ఆదివారం ఉదయం 8.25 గంటలకు ఈ స్టార్‌షిప్ రాకెట్‌ను ప్రయోగించారు. రాకెట్‌లోని 232 అడుగుల(71 మీటర్ల) ఎత్తయిన బూస్టర్.. లాంఛ్‌ప్యాడ్ నుంచి స్పేస్‌క్రాఫ్ట్‌ను నింగిలోకి పంపించిన ఏడు నిమిషాల తర్వాత మళ్లీ లాంఛ్‌ప్యాడ్‌కు వచ్చి చేరింది. నిప్పులు కక్కుతూ తిరిగొచ్చిన బూస్టర్‌ను లాంఛ్‌ప్యాడ్‌లోని మెకానికల్ 'చాప్‌స్టిక్' చేతులు ఒడిసిపట్టిన వీడియోను స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ ఎలాన్‌మస్క్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్‌చేశారు. ''రాకెట్‌ను లాంచ్‌టవర్ ఒడుపుగా పట్టేసుకుంది. ఇదొక సైన్స్ ఫిక్షన్. అయితే ఇందులో ఎలాంటి ఫిక్షన్ లేదు'' అని మస్క్ టీ□వ్‌ట్‌చేశారు. ప్రయోగం విజయవంతమవడంతో ప్రయోగకేంద్రంలోని స్పేస్‌ఎక్స్ శాస్త్రవేత్తలు, సంస్థ ఉద్యోగులు ఆనందంతో కేరింతలు కొట్టారు. నాసా అడ్మినిస్టేటర్ సైతం వీళ్లకు ప్రత్యేకంగా అభినందించారు. ఏకంగా 400 అడుగుల(111 మీటర్ల)ఎత్తయిన అత్యంత భారీ రాకెట్‌కు సంబంధించిన బూస్టర్ ఇలా లాంఛ్‌ప్యాడ్ మీదకే తిరిగిచేరడం ఇదే తొలిసారి. బూస్టర్ వల్ల నింగిలోకి వెళ్లిన స్పేస్‌క్రాఫ్ట్‌ను శాస్త్రవేత్తలు హిందూమహాసముద్రంలో నిర్దేశిత సముద్రప్రాంతంలో దించారు. ఇంజనీరింగ్ చరిత్ర పుస్తకాల్లో లిఖించదగ్గ రోజు ఇది అని స్పేస్‌ఎక్స్ ప్రధానకార్యాలయంలో ఇంజనీరింగ్ మేనేజర్ కేట్ టైస్ ఆనందం వ్యక్తంచేశారు.

**లాంచ్‌ప్యాడ్‌పై తొలిసారిగా..**

చిన్నపాటి 'ఫాల్కన్9' రాకెట్లకు వినియోగించిన ఫస్ట్‌స్టేజీ బూస్టర్లను గత తొమ్మిదేళ్లుగా స్పేస్‌ఎక్స్ వినియోగిస్తోంది. అయితే అందులో ఏవీ కూడా మళ్లీ లాంచ్‌ప్యాడ్‌కు చేరుకోలేదు. క్యాప్సూల్, స్పేస్‌క్రాఫ్ట్‌ను నింగిలోకి తీసుకెళ్లాక ఫస్ట్‌స్టేజీ బూస్టర్లు సముద్రంలోని నిర్దేశిత తేలియాటే తలాలపై క్షేమంగా ల్యాండ్ అయ్యేవి. లేదంటే లాంచ్‌ప్యాడ్‌కు ఏడు మైళ్ల దూరంలోని కాంక్రీట్ శ్లాబులపై ల్యాండ్ అయ్యేవి. కానీ ఇలా భారీ ఫస్ట్‌స్టేజీ బూస్టర్ తిరిగి లాంచ్‌ప్యాడ్‌కు తిరిగిరావడం ఇదే తొలిసారి. జూన్‌లో మినహా గతంలో భారీ ఫస్ట్‌స్టేజీ బూస్టర్‌ల పునరాగమనంపై ప్రయోగాలు విఫలమయ్యాయి. ఫాల్కన్ విషయంలో సక్సెస్ అయిన ఫార్ములాను భారీ స్టార్‌షిప్‌కు వాడాలని మస్క్ నిర్దేశించుకుని ఎట్టకేలకు విజయం సాధించారు. ఒక్కోటి 33 మిథేన్ ఇంధన ఇంజన్ల సామర్థ్యముండే బూస్టర్లతో తయారైన స్టార్‌షిప్ ప్రపంచంలోనే అతి ఎత్తయిన పెద్ద రాకెట్‌గా పేరొందింది. ఇలాంటి రెండు స్టార్‌షిప్‌లను సరఫరాచేయాలని స్పేస్‌ఎక్స్‌కు నాసా ఆర్డర్ ఇచ్చింది. ఈ దశాబ్ది చివరికల్లా చంద్రుడి మీదకు వ్యోమగాములను తరలించేందుకు వీటిని వాడనున్నారు.

# భిన్న వాతావరణంతో ప్రజల ఉక్కిరిబిక్కిరి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో పాటు, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

బారిన పడటంతో ఐదేండ్ల వయసు నుంచే వీల్‌చైర్‌ను ఉపయోగిస్తున్నారు. వారి గృహానికి కనీసం విద్యుత్తు సౌకర్యం కూడా లేదు. అయినా 90% వైకల్యంతో బాధపడుతూనే ఎంతో కష్టపడి చదివారు. అమలాపురంలోని కోనసీమ భానోజీ రామర్స్ కాలేజ్‌లో గ్రాడ్యుయేషన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి పీజీ పూర్తి చేసిన ఆయన.. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్‌లోనూ విద్యాభ్యాసం చేశారు. అనంతరం ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని రామ్‌లాల్ ఆనంద్ కాలేజీలో ఇంగ్లిష్ లెక్చరర్‌గా కెరీర్ ప్రారంభించి అక్కడే ఎన్నో ఎండ్లుగా పనిచేశారు. 2013లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. అమలాపురంలో డిగ్రీ చదువుతున్నప్పుడే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితులైన సాయిబాబా.. ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్‌లో చేరారు. 1992లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదివేటప్పుడే ఏఐఆర్‌పీఎఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటీకి కార్యదర్శిగా నియమితులైన సాయిబాబా.. 1995 నాటికి ఆ సంస్థలో జాతీయ ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఆ తర్వాత ఆర్‌డీఎఫ్ అనే సంస్థలో చేరినట్టు తెలుస్తున్నది. ఇవన్నీ మావోయిస్టు అనుబంధ సంస్థలేనని పోలీసులు చెప్తున్నారు.

**వెంటాడిన కేంద్రం**

మహారాష్ట్ర ప్రభుత్వం 2013లో హేమ్ మిశ్రా, ప్రశాంత్ రాహి అనే మావోయిస్టులను అరెస్టు చేసింది. ప్రొఫెసర్ సాయిబాబా సహకారంతో మావోయిస్టు నేతలను కలిసేందుకు వెళ్తున్నట్టు పోలీసులకు వారు వాంగ్మూలం ఇచ్చారు. దీంతో 2013 సెప్టెంబర్‌లో ఢిల్లీలోని సాయిబాబా ఇంట్లో సోదాలు నిర్వహించిన పోలీసులు.. మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో 2014 మే నెలలో ఆయనను అరెస్టు చేశారు. వైద్య కారణాల రీత్యా 2015 జూన్‌లో సాయిబాబాకు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ అదే ఏడాది డిసెంబర్‌లో మళ్లీ జైలుకు వెళ్లారు. దీంతో 2016 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2017 మార్చిలో సాయిబాబా కేసు దర్యాప్తును చేపట్టిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) ఆయనపై ఐపీసీలోని పలు సెక్షన్లతోపాటు ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ)లోని 13, 18, 20, 39 సెక్షన్ల కింద చార్జిషీట్ దాఖలు చేసింది. 2017 వరకు ఈ కేసు విచారించిన గడ్చిరోలి జిల్లా సెషన్స్ కోర్టు సాయిబాబాతోపాటు మరో ఐదుగురికి జీవిత ఖైదు విధించింది. దీంతో ఢిల్లీ వర్సిటీలోని రామ్‌లాల్ ఆనంద్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం నుంచి 2021 ఫిబ్రవరిలో సాయిబాబాను తొలగించారు.

**2022లో నిర్దోషిగా ప్రకటన**

2014 నుంచి 3,588 రోజులపాటు జైలులోనే ఉన్న ప్రొఫెసర్ సాయిబాబా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు.

# వక్క పంట రైతన్నల ఇంట "సిరుల"పంట.!

**వక్క సాగును పరిశీలించిన మంత్రి తుమ్మల**

ప్రజాస్ఫూర్తి,ఖమ్మం : ఒక్క పంట సాగు రైతన్నల వెంట సిరులు కురిపిస్తుందని , తెలంగాణలో సైతం ఒక పంటల సాగును ప్రోత్సహిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఏలూరు జిల్లా కామవరపు కోటలో వాణిజ్య పంటలైన వక్క సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా వక్క సాగు రైతులతో సాగు పద్ధతులు ఆదాయ వ్యయాలపై రైతులతో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణలో ఒక్కసారి విస్తరణ అంశాలు, అవకాశాలపై నిపుణులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వక్క సాగుతో రైతులు



లక్షల్లో ఆదాయం సంపాదిస్తున్నారన్నారు. అనేక మంది రైతులు కొబ్బరి, పామాయిల్ తోటలలో అంతర్పంటలుగా సాగు చేస్తూ అధిక లాభాలు అర్జిస్తున్నారని వివరించారు. అన్నదాతలు ఆధునిక సాగు వైపు అడుగులు వేయాలని , అధిక ఆదాయం పొందేందుకు ఈ పంటలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. అనేకమంది రైతులు పోక, వక్క, తోటల్లో అంతర పంటలతో రైతులు అద్భుతాలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే పంటలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వక్క సాగు అనుకూల నేలలు,వాతావరణ పరిస్థితులు,నీటి వినియోగం తదితర అంశాలపై నిపుణులతో చర్చించి సాగును ప్రోత్సహించినట్లు మంత్రి పేర్కొన్నారు. వక్క సాగు చేస్తున్న అనేకమంది రైతులు నుంచి అనూహ్య స్పందన లభించిందని,సాగు చాలా ఆశాజనకంగా ఉందని రైతుల పేర్కొన్నట్లు మంత్రి వివరించారు. తెలంగాణ రైతాంగాన్ని రాజును చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతన్నలు శ్రేయస్సు కు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## గణేష్ నగర్ లో ఘనంగా రావణ దహనం



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని చెంగిచెర్ల గణేష్ నగర్ కాలనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన రావణ దహనం కార్యక్రమనికి ముఖ్యఅతిధిగా బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ పాల్గొని కమిటీహల్ ఆవరణలో నిర్వహించిన షమీ (జెమ్మి) వృక్షం....చెట్టు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ చేతులమీదుగా రావణ దహనం చేయడం జరిగింది అనంతరం గణేష్ నగర్ కాలనీవాసులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గణేష్ నగర్ కాలనీ వాసులు మహిళాలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంఘం నేతకు మాతృ వియోగం



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కళ్యాజి శ్రీనివాస్ తల్లి కళ్యాజి జయమ్మ (80) అనారోగ్యంతో కొత్తగూడెం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రపురంకు కుటుంబసభ్యులు తరలించారు. ఆమె మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా సందర్శించి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. జయమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గేద్దాడు నగేష్, నేరేళ్ల రమేష్, రాజు, యెల్లావుల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## డ్రైవర్ యూనియన్ తరుపున ఆర్థిక సహాయం అందజేత



తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి :రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన డ్రైవర్ యూనియన్ సభ్యుడు ఎండి షకిల్ బ్రైన్ స్ట్రోక్ రావటం తో గత కొన్ని నెలలుగా ఆనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వెల్ జాల్. డ్రైవర్ యూనియన్ సభ్యులు. షకిల్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ. 50,000 వేల ఆర్థిక సహాయం. వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. షకీల్ కుటుంబానికి గ్రామస్తులు సహాయ హృదయంతో ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని డ్రైవర్ యూనియన్ సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు సిలివేరి వికాస్ వర్ధన్ ఎంపిక



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:ముస్తాబాద్ మండలం నామపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతికి చెందిన సిలివేరి వికాస్ వర్ధన్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 4వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 క్రికెట్ సెలెక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 14 వ తేదీ నుండి గద్వాలలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో సిలివేరి వికాస్ వర్ధన్ పాల్గొనన్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కుంట శ్రీనివాస్ తెలిపారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో నెలకొల్పిన దుర్గ మాత మండపం వద్ద కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం కనకదుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని రైతులకు మంచిగా పంటలు పండాలని అమ్మవారి ఆశీస్సులు అందరిపై చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి .ఏ. సి. ఎస్. చైర్మన్ గట్ల కేశవరెడ్డి. నాయకులు మాజీ ఎంపీటీసీ రాములు ఏ. రాజేందర్ రెడ్డి భకీ రఘు బి.శంకర్ రెడ్డి. చిత్తరంజన్. అయ్యప్ప. కుమ్మరి రవి. ఉదయ్.శ్రీరామ్ భాను.నరేందర్



.అభిలాష్ రెడ్డి మహేష్.కృష్ణయ్య . శంకర్ జి. రామచందర్. స్వాములు. వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్ ) జిల్లా ప్రధాన కార్యదర్శిగా తరాల పరమేష్ యాదవ్..

ప్రజాస్ఫూర్తి నల్లగొండ : తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్ ) నల్లగొండ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా తరాల పరమేశ్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా శాఖ కార్యాలయంలో జరిగిన టీఆర్టీఎఫ్ జిల్లా అత్యవసర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఏకగ్రీవంగా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తరాల పరమేశ్ యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ 1944 వ సంవత్సరం నుండి ఉపాధ్యాయుల శ్రేయస్సుకై , సమస్యల పరిష్కారానికి పాటుపడిన సంఘం టీఆర్టీఎఫ్ అని అన్నారు. సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం కలిగిన గుర్తింపు పొందిన టీఆర్టీఎఫ్ సంఘం భవిష్యత్తులోనూ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్ డీ ఏ లు, బిల్లులు మరియు మెరుగైన పీఆర్సీ ఇప్పించేందుకు సంఘం కట్టుబడి ఉందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా తరాల పరమేశ్ యాదవ్ ఎన్నికతో సంఘం మరింత బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.నూతనంగా టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా




ఎన్నికైన తరాల పరమేశ్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంఘానికి, ఉపాధ్యాయులకు సేవ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి కి, రాష్ట్ర ,జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయులకు మెరుగైన సేవలు అందించుట ద్వారా జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. టీర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మనగోటి జనార్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ముప్పిడి మల్లయ్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంతెనపల్లి సైదులు, రాష్ట్ర కార్యదర్శి బి.సూర్యనారాయణ, దొడ్డేని సాయిబాబు,జలంధర్ రెడ్డి, జానకిరెడ్డి, అర్రూరి జానయ్య, ఎల్.నగేష్, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తరాల పరమేశ్ యాదవ్ కు పలువురు శుభాకాంక్షలు

టీఆర్టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తరాల పరమేశ్ యాదవ్ కు ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య సెక్రటరీ జనరల్ ఎం.వీ. గోనారెడ్డి, నకిరేకల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥బెల్లి యాదయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రహరి రామరాజు, నేలపట్ల సత్యనారాయణ, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఓలి సమీర్ కుమార్, బీసీటీయూ జిల్లా అధ్యక్షులు కొన్నె శంకర్ గౌడ్, వైద్యుల సత్యనారాయణ, దూదిగామ స్వామి, లక్ష్మయ్య, కృష్ణ, నర్సింహ, గుండెబోయిన జానయ్య, బాతుక శ్రీనివాస్, సోమనబోయిన లింగస్వామి, బెల్లి నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# కుషాయిగూడలో హనుమాన్ విగ్రహ నిర్మాణం ప్రారంభం




ప్రజాస్ఫూర్తి , కాప్రా : కుషాయిగూడ గ్రామస్తులు శనివారం విజయదశమి సందర్భంగా గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించారు. కుషాయిగూడ బస్టాండ్ వద్ద భారీ హనుమాన్ విగ్రహం నిర్మించాలనే సంకల్పంతో, గ్రామస్తులందరూ కలిసి సామూహిక ధ్వజారోహణం చేశారు. అంతేకాకుండా హనుమాన్ చాలీసా పారాయణ చేసి, విగ్రహ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి , బజరంగ్ దళ్ సంయుక్తంగా నిర్వహించాయి. భవిష్యత్తులో ఈ విగ్రహం ఎలా ఉండాలి, నిర్మాణం ఎలా జరగాలి అనే విషయాలపై గ్రామస్తులందరూ కలిసి త్వరలోనే సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం గురించి గ్రామస్తులు చెబుతూ, హనుమాన్ విగ్రహం నిర్మాణం ద్వారా గ్రామానికి మరింత మంచి జరుగుతుందని, భక్తులకు ఒక మంచి ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పడుతుందని అన్నారు.

## సీఎం సోదరులను కలిసిన చెంగిచెర్ల కాంగ్రెస్ నాయకులు



ప్రజాస్ఫూర్తి, మేడిపల్లి: విజయ దశమి ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కొండల్ రెడ్డి , కృష్ణారెడ్డి లను వారి నివాసంలో మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల కాంగ్రెస్ నాయకులు విక్రమ్ గౌడ్ ,ఓంసాయి గౌడ్ ,ప్రశాంత్ గౌడ్ , గణేష్ నాయక్ మరియు సందీప్ గౌడ్ నాతోపాటు తదితరులు పాల్గొన్నారు


## విద్యుత్ ఘాతంతో ఎలక్ట్రికల్ షాప్ దగ్ధం

* **ప్రమాద స్థలాన్ని పరిశీలించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



యాదాద్రి భువనగిరి, (ప్రజాస్ఫూర్తి) : మోట కొండూరు మండల కేంద్రంలో విద్యుత్ ఘాతం తో నూతనంగా ప్రారంభించిన ఎలక్ట్రికల్ షాప్ దగ్ధమైంది.దానితో పాటు పక్కనే ఉన్న బుమాండ్ల బుచ్చందర్ యొక్క ఇల్లు దగ్ధమైంది.మరో వైపు నాగిల్లా శ్రీనివాస్ ఇల్లు కూడా పాక్షికంగా దగ్ధమైంది.ఈ సమాచారం తెలుసుకున్నా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాద పరిస్థితి తెలుసుకొన్నారు.తీవ్ర శోకసంద్రంలో ఉన్న షాప్ యజమాని గిరిబోయిన మల్లయ్య కుటుంబాన్ని. ఇతరుల కుటుంబాలను పరామర్శించారు..ఈ సంఘటన జరగడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే వీరికి నష్టపరిహారం అందించాలని చరవాణి ద్వారా మాట్లాడారు.

## ఆకాశంలో అద్భుతం.. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు జ్వాలారూప దర్శనం



**నవరాత్రి పూజలు పూర్తి చేసుకొని 10వ రోజు విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. అదే సమయంలో శనివారం సాయంత్రం ఆకాశంలో అద్భుతం ఆవిష్కృతమైంది. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు అగ్నిరూపంలో మండుతూ తన శక్తిని దివి నుండి భువికి పంపిస్తున్నదా అన్న విధంగా మేఘాలు అరుణ వర్ణంలో కన్పించి కనువిందు చేస్తున్న దృశ్యాలను ప్రజాస్ఫూర్తి కెమెరా క్లిక్ మనిపించింది.**

**చిత్రం: దశరథ్ రజువా, భద్రాద్రి కొత్తగూడెం**

# మద్యం మత్తులో ప్రాణం తీసేంత పనైన ఛాలెంజ్

మద్యం మత్తులతో ప్రాణాలతో చెలగాటమాడిన ముగ్గురు యువకులు

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: తాగిన మైకంలో ముగ్గురు యువకులు చేసుకున్న ఛాలెంజ్ ప్రాణం తీసేంత పనైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ముగ్గురు యువకులు మద్యం మత్తులో ప్రాణాలను ఫణంగా పెట్టారు. ఆదివారం జరిగిన సంఘటన మండలవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. ముస్తాబాద్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు సమీపంలోని పెద్దమ్మ టెంపుల్ వద్ద ముగ్గురు యువకులు ఆదివారం ఉదయం మద్యం సేవించారు. మద్యం మత్తులో వారు ముగ్గురు కలిసి పెద్దమ్మ దేవాలయం నుండి పెద్ద చెరువు కట్ట వరకు ఎవరు ముందుగా ఈత కొడుతూ చేరుకుంటారో తేల్చుకుందామని ఒకరికొకరు ఛాలెంజ్ చేసుకున్నారు. వారు చేసుకున్న ఛాలెంజ్ ప్రకారం ముగ్గురు యువకులు మద్యం మత్తులో చెరువులో దూకి కొంత ఈత కొట్టగా, ముగ్గురిలో నుండి ఇద్దరు యువకులు అలిసిపోయి తిరిగి ఒడ్డుకి చేరుకున్నారు. సుమంత్ నాయక్ అనే యువకుడు అటు గమ్యం చేరుకోలేక, ఇటు ఒడ్డుకి రాలేక చెరువులోని బండరాయిపై చిక్కుకుపోయాడు. దీంతో ఆ ఇద్దరు పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి ఎస్ఐ గణేష్ చేరుకొని కానిస్టేబుల్ కుమార్ సహాయంతో చెరువులో ఉండిపోయిన సుమంత్ నాయక్‌ని ట్రాక్టర్ ట్యూబ్ ద్వారా ఒడ్డుకి చేర్చి కాపాడారు. యువకుని ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు. తల్లిదండ్రులు పిల్లలు సన్మార్గంలో పయనించేలా అవగాహన కల్పించాలని, పిల్లలను ఎప్పటికప్పుడు ఓ కంట కనిపెడుతూ ఉండాలని, వారి అలవాట్లను తెలుసుకుంటూ చెడు మార్గంలో వెళ్లకుండా సూచించాలని ఎస్ఐ తెలిపారు.





## నిత్య ప్రమాదాలకు నిలయంగా ముస్తాబాద్ సిరిసిల్ల రహదారి



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: నిత్య ప్రమాదాలకు నిలయంగా ముస్తాబాద్ సిరిసిల్ల రహదారి మారుతుంది. ముస్తాబాద్ పోతుగల్ గ్రామం నుండి సిరిసిల్ల వరకు నిత్యం పెద్ద సంఖ్యలో వాహనదారులు ప్రయాణిస్తుంటారు. ఎలాంటి జాగ్రత్త సూచికలు లేకపోవడం, తాజాగా ఇరువైపులా రోడ్డు వేయించి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడం, ఎలాంటి వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడం, దీంతో డివైడర్లను ఢీకొట్టడం, అంతేగాకుండా ముస్తాబాద్ `పోతుగల్ ప్రధాన రహదారి కెనాల్ కాల్వ వద్ద రోజుకో ప్రమాదం చోటు చేసుకుంటుండటంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కెనాల్ కల్వర్టు గోడలు ప్రమాదకరంగా ఉండటం, వాటి చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడం, కల్వర్టు గోడలు కనిపించని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ప్రమాదాలు జరిగిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా వాహనాలు నడుపుతూ ఆదమరిస్తే ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి. ఎక్కువగా ఇక్కడ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలుకు గురవుతున్నారు. నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రాణాలు పోతే తప్ప ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోరా అంటూ వాహనదారులు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కారు బోల్తా ఒకరు మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు.!

ప్రజాస్ఫూర్తి,ఖమ్మం : అతివేగంగా వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి సర్వీస్ రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు,హైవే పెట్రో సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం నగరం అజీజ్ గల్లి కాలనీ, ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు హైదరాబాద్ లో శనివారం జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరై, తిరిగి ఇంటికి వెళ్తుండగా.. కూసుమంచి మండలం జీళ్ల చెరువు గ్రామ శివారు మునిగేపల్లి జాతీయ రహదారి సమీపంలో వారు ప్రయాణిస్తున్న (టీఎస్ 04ఈఎఫ్ 6776) నెంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ల చెరువు గ్రామ శివారు మునిగేపల్లి సమీపంలోని జాతీయ రహదారి 365 బిబి పై ఆదివారం తెల్లవారుజామున ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది.కారులో ప్రయాణిస్తున్న సయ్యద్ మొయినుద్దీన్ అలీ ఖమ్మం నగరంలోని కమాన్ బజార్ వద్ద ఉన్న జామా మసీద్ ఇమామ్ గా ఉన్న మొయినుద్దీన్ అలీ (57) అక్కడికక్కడే మృతి చెందగా,డ్రైవర్ షఫీ పరిస్థితి విషమంగా ఉంది.కుర్షహాన్, హమీద్ ఖాన్ కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రో సిబ్బంది, పోలీసులు క్షతగాత్రులను 108 ,1033 హైవే పెట్రో అంబులెన్స్ సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిద్ర మత్తు, అతివేగమే ప్రమాదానికి కారణమనే కోణంలో పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కూసుమంచి ఎస్సై నాగరాజు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా విజయదశమి వేడుకలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : విజయదశమి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయం (రామాలయం) లో విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాసనమండలి సభ్యులు కురుమయ్య గారి నవీన్ రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి పూజ , రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జెన్‌కోలో పదోన్నతుల పండుగ

హైదరాబాద్, అక్టోబర్ 13 : తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ (టీజీ జెన్‌కో)లో భారీగా పదోన్నతులు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగాల్లో పదోన్నతులు కల్పిస్తూ జెన్‌కో సీఎండీ రోనాల్డ్‌రోస్ ఉతర్వులు జారీ చేశారు. ఎలక్ట్రికల్ విభాగంలో ఇద్దరు ఎస్ఈలకు చీఫ్ ఇంజినీర్లుగా పదోన్నతులు దక్కాయి. ఏడుగురు డీఈలకు ఎస్ఈగా, 34 మంది ఏడీఈలకు డీఈగా, 170 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు, 33 మంది ఏఏఈలకు ఏడీఈలుగా పదోన్నతి కల్పించారు. మెకానికల్ విభాగంలోని ముగ్గు రు డీఈలకు సూపరింటెండెంట్ ఇంజినీర్లుగా, 12 మంది ఏడీఈలకు డీఈలుగా పదోన్నతులు దక్కాయి.

## హనుమాన్ నగర్ లో విజయదశమి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : విజయదశమి సందర్భంగా 35 వార్డులో హనుమాన్ నగర్ ఎల్లమ్మ గుడి దగ్గర. 35 వార్డ్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ ఇటికాల శ్రీనివాస్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సెమీ పూజ నిర్వహించి తదనంతరం రావణ దహన కార్యక్రమాన్ని. నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం ఇటుకల శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ దసరా పండుగ సందర్భంగా వార్డు ప్రజలకు పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దుర్గామాతను వేడుకుంటూ నల్లగొండ పట్టణంలో 35 వార్డులో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం కోసం రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ ల సహకారంతో వార్డు ప్రజల అండదండలతో అన్ని విధాల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనగర్ రాఘవేంద్ర కాలనీ ఎన్జీవో కాలనీ హనుమాన్ నగర్. సుభాష్ చంద్రబోస్ కాలనీ శివరాం నగర్. మరియు చుట్టుపక్కల ఉన్న వార్డుల నుండి మహిళలు పిల్లలు పురుషులు మరియు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఒకరికి ఒకరు అలా ఇచ్చుకొని జమ్మాకును పంచుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా అందరూ ఆరోగ్యంగా ఉండాలని సంతోషంగా ఉండాలని వారందరినీకి ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఇటికాల శ్రీనివాస్ మంగమ్మ, శ్రీకాంత్, గడ్డం భరత్, ఉదయ్ గణేష్ రమేష్ చారి గూడ శివ మల్లేష్ మత్స్యగిరి శీను బిక్షపతి నగేష్ నాంపల్లి యాదయ్య, దేవేందర్, నాగరాజు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ పెద్దలు కాలనీలో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## అమరుడు ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా కి జోహార్లు



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పుట్టుక ఆయనది చావు ఆయనది. బతుకంతా దేశంలోని పెదప్రజలది. మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలతోఓ నిప్పులాంటి నిజానికి 9 ఏళ్ల జైలు శిక్ష? ప్రధానిని హత్య చేయడం కోసం కుట్ర పన్నినట్లుగా 2014 అరెస్టు చేసి క్రూరమైన చీకటి కేసులను మోపి 9 ఏళ్ళు నాగపూర్ అండాసెల్ జైల్లో శిక్ష అనుభవించి నూటికి 90 శాతం అంగవైకల్యంతో ఉన్న సాయిబాబా పై, రాజ్యం కక్ష గట్టి తనని మానసికంగా, శారీరకంగా హింసిస్తూ తొమ్మిది సంవత్సరాలు చీకటి రోజులతో నిర్బంధించారు. ఇద్దరు మనుషుల సహాయం లేనిదే కాలు కదపలేని మనిషిని పట్టుకొని ఎన్నో చిత్రహింసలు పెట్టి,తమ పైశాచిక ఆనందం పొందిన కేంద్ర ప్రభుత్వం, చివరికి ఆ అవిటి వాని ముందు రాజ్యమే ఓడిపోయి, దేశ ప్రజల ముందు దోషిగా నిలబడ్డది. ప్రశ్నించడమే నేరమా?ప్రశ్నించిన వారు ఎవరిని వదిలపెట్టమని నిర్బంధాలతో హత్యలతో ఉద్యమాలను అణిచివేయాలని, చూసినప్పుడల్లా అవి తిరుగుబాటుతో, సమాధానం చెప్పిన చరిత్ర మనకు చూపుతుంది. ప్రొఫెసర్ సాయిబాబా సమాజా రుగ్మతులను అధ్యయనం చేసిన గొప్ప సిద్ధాంత వేత్త,అందుకే ఈ రాజ్యానికి భయం, నిప్పులాంటి సత్యాలను నిజాలను,రాజ్యం దాసాలని చూస్తే, రాజ్యం బంధించిన కౌచాలను బ్రద్దలు కొట్టుకొని ఈ ప్రపంచానికి నిజం చెప్తాయి.రాజ్యం వెకిలి చేష్టలతో జైలు నిర్బంధాలతో ఎన్ని రోజులు పరిపాలన సాగిస్తుంది.జర్మనీ నియంత హిట్లర్ ఇలానే అనుకున్నాడు.చివరకు ఆత్మహత్య చేసుకున్నాడు.నియంతల పాసిజాన్ని అమలు చేయాలనుకుంటే ప్రజలు ఈ ప్రభుత్వాలను చరిత్ర చెత్తబుట్టలో విసిరివేయడం తథ్యం. రేపటి వెలుగు కోసం, తన జీవితాన్ని కొవ్వొత్తులా కరిగిపోతూ, త్యాగాల ధన్యజీవిగా అమరులైన ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా కి ఉద్యమ వందనాలతో వినమ్రంగా జోహార్లు అర్పించారు.

## జగద్గిరిగుట్ట సిఐ గా భాధ్యతలు చేపట్టిన నరసింహులు కు శుభాకాంక్షలు



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : జగద్గిరిగుట్ట సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరసింహులు ను ఆదివారం పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బస్తి వాసులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి , నాయకులు ఆర్ భగవాన్ రెడ్డి, పి.ధర్మారావు, కె.వి రాజు, జి హనుమంత్ రెడ్డి ,ముత్యం వెంకట్ రెడ్డి, మనం ఆంజనేయులు, పి.శంకర్ రెడ్డి, రాము గౌడ్ , జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత విశ్వాసానికి బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ ప్రతీక



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : నాణ్యత, విశ్వాసానికి బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ ప్రతీక అని సినీ నటి ఐశ్వర్య మీనన్ తెలిపారు. హైదరాబాద్ లోని నోవాటెల్ హెచ్ఐసీసీలో 474వ గ్రాండ్ టాలెంట్ అవార్డుల వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రూప్ ఇళ్లను నిర్మించడమే కాకుండా భవిష్యత్తును నిర్మించడంలో కూడా ముందుందని చెప్పారు. బీబీజీ బృందం అంకితభావం ప్రశంసనీయం అన్నారు. మహిళా సాధికారత పట్ల చూపిస్తున్న శ్రద్ధ అమోఘమన్నారు. వ్యాపారంతో పాటు సమాజం పట్ల ఉన్న బాధ్యతకు ఇది నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ సీఎండీ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ బీబీజీ బంగారు తల్లి లక్ష్యం మహిళలను ఉన్నత స్థానంలో చూడటమేనన్నారు. అందులో భాగంగా 2040 నాటికి ఇరవై లక్షల మంది మహిళలకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక వ్యాపారంలో ఇప్పటి వరకు 240 ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. లక్షా ఇరవై ఐదు వేల మంది కస్టమర్ల కళ్లలో ఆనందాన్ని చూశామన్నారు. 2040 నాటికి మరో 10 లక్షల మంది భారతీయులు సొంతంగా ప్లాట్లను పొందేందుకు ప్రణాళికలు ఉన్నాయన్నారు.

## నిజాంపేట్ లో ఘనంగా విజయదశమి వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : విజయదశమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి నిజాంపేట్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అన్ని అవతారాలు రథం ఎక్కించి ఊరేగింపు జరపడం జరిగిందన్నారు. అనంతరం పలు నిజాంపేట్ లోని ఆలయాలను దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. నిజాంపేట్ ప్రజలందరి పట్ల అమ్మవారి చూపు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ నరసింహారెడ్డి (లీడర్ ), కొలన్ భద్రారెడ్డి, పంగా శ్రీనివాసరావు, సత్యం పంతులు , భారీగా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో శనివారం రాత్రి నిర్వహించిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బెల్లంపల్లి కోదండ రామాలయంలో దుర్గామాత రథయాత్రలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి రథయాత్ర ప్రారంభించారు. బెల్లంపల్లి స్టేడియం మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చెడుపై మంచి విజయానికి నాందిగా ఈ వేడుకలను చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీపీసీసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్, చైర్మన్ శ్వేతాశ్రీధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈత చెట్టు నుంచి పడి

**గీత కార్మికుడికి తీవ్ర గాయాలు**

**మంథని/పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బోయినపేట పరిసరాల్లో ఆదివారం ఈత చెట్టు నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. గంగాపూర్ గ్రామానికి చెందిన తాటి శంకర్ గౌడ్ (55), ఈత కల్లు తీస్తుండగా చెట్టు నుంచి కింద పడ్డాడు. వెంటనే స్థానికులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలయాల్సి ఉంది.



## ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వినోద్ కుమార్.**



**జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణ కేంద్రంలో టౌన్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు తాటిపాముల వినోద్ కుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దాడులపై నిరసన

**ఇదేనిజం, రాయికల్ :**


జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీ పేట గ్రామస్తులు ఓ వర్గానికి చెందిన వ్యక్తులు దాడులు చేస్తున్నారని ఆదివారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. రెండు రోజు నుంచి ధర్నా నిర్వహిస్తున్నారు. ఘటనా స్థలానికి ఎస్ఐ వచ్చి చెప్పినా గ్రామస్తులు ససేమిరా అన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు.



## నీటికుంటలో పడి అన్నదమ్ముల మృతి

**మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం స్ఫూర్తి తండాలో ఘటన**

**తెలంగాణ బ్యూరో :** మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం స్ఫూర్తి తండాలో దారుణం చోటు చేసుకుంది. పొలానికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయారు. సుక్రునాయక్, జ్యోతి దంపతులకు సాయినాయక్ (12), సాకేత్ నాయక (9) ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. తండా సమీపంలో వ్యవసాయ పొలం వద్ద ఉన్న మేకు తీసుకొచ్చేందుకు శనివారం సాయంత్రం ఇద్దరు అన్నదమ్ములు కలిసి వెళ్లారు. తిరిగి వస్తుండగా, ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడ్డారు. చీకటి పడుతున్నా పిల్లలు ఇంటికి రాకపోవడంతో తండ్రి పొలం వద్దకు వెళ్లి వెతికాడు. కనిపించకపోయేసరికి అనుమానంతో నీటికుంట వద్దకు వెళ్లి చూడగా చెప్పులు కనిపించాయి. నీటిలో దిగి వెతకగా.. అప్పటికే సాయి నాయక్ మృతి చెంది కనిపించాడు. కొనఊపిరితో ఉన్న సాకేత్‌ను జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో ప్రాణాలు కోల్పోయాడు. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఇడ్లీలో జెర్రి

- కంగుతున్న మహిళ
- హోటల్ ఎదుట ఆందోళన
- జగిత్యాలలో ఘటన
- ఉడిపి హోటల్‌పై కేసు

**జగిత్యాల :**

జగిత్యాల పట్టణంలో ఓ హోటల్‌లో జరిగిన ఘటన జిల్లాలో సంచలనం సృష్టిస్తోంది. గణేశ్ భవన్ ఉడిపి హోటల్‌లో ఓ మహిళ ఇడ్లీ ఆర్డర్ చేసి తినే క్రమంలో జెర్రి కనిపించింది. సదరు మహిళ హోటల్ ఎదుట ఆందోళనకు దిగింది. ఆదివారం ఉదయం ఓ మహిళ తన కుటుంబంతో కలిసి గణేశ్ భవన్ ఉడిపి హోటల్‌కు వచ్చి ఇడ్లీ ఆర్డర్ చేసింది. ఆమె తన చిన్నపిల్లలకు తినిపించే క్రమంలో ఇడ్లీలో జెర్రి కనిపించింది. దీంతో ఆమె హోటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టింది. హోటల్ యజమాని జెర్రీ కాదని, నల్ల దారం అని చెప్పాడు. యజమాని ఇడ్లీని తన నోట్లో వేసుకుని చూడటానికి ప్రయత్నించాడు. అయితే తాను కూడా జెర్రి అని నిర్ధారించుకున్న తర్వాత ఆ ఇడ్లీని ఉమ్మివేశాడు. దీందో కస్టమర్లు కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. స్థానికులు కూడా ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హోటల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హోటల్ యజమాన్యం ఇడ్లీలను బల్దియా ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా, బాధితురాలు, ఇతర ప్రజలు అడ్డుకున్నారు. ఇడ్లీలను రోడ్డుపై పారవేసి, ఆరోగ్యంపై ఇలాంటి ప్రమాదాలు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోటల్ నిర్వహణలో క్లీన్ లైనెస్, క్వాలిటీ నియంత్రణ పూర్తిగా లేకపోవడంతో ప్రజలు ఆగ్రహానికి గురయ్యారు. మున్సిపల్ అధికారులు, ఆహార సురక్షితత్వ విభాగం స్పందించి హోటల్‌ను పరిశీలించి, ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో విఫలమయ్యారని నిర్ధారించారు. మహిళ చేసిన ఫిర్యాదుతో పోలీసులు హోటల్ యజమాన్యంపై కేసు నమోదు చేశారు. ఆరోగ్య అధికారుల సహకారంతో హోటల్‌ను తాత్కాలికంగా మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు.





## సీఎం కప్ టార్చ్ రిలే విజయవంతం చేయండి

**పెద్దపల్లి డీవైఎస్‌వో సురేష్**

**పెద్దపల్లి :** సీఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి డీవైెస్‌వో సురేష్ అన్నారు. సీఎం కప్ టార్చ్ రిలే ఈ నెల 14న పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశించున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు సుల్తానాబాద్ శాస్త్రి నగర్ నుంచి ప్రారంభమై ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ సుల్తానాబాద్ వరకు టార్చ్ రిలే నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాసంఘాలు, క్రీడా అభిమానులు, క్రీడా పోషకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





## జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలయ్ బలయ్

**జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. ఎమ్మెల్యేను బిచ్కుంద మాజీ మార్కెట్ చైర్మన్ నాగ్ నాథ్ పటేల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలోని పలు మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యేకు జమ్మి ఆకులను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## కాలువలోకి దూసుకెళ్లిన ఆటో

**ఒకరు మృతి, పలువురికి గాయాలు**

**తెలంగాణ బ్యూరో :**

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ ట్రాలీ ఆటో కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి సమీపాన ఉన్న సరస్వతీ ఆలయం పక్కన గల కేఎల్ఐ కాలువలో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మంతటి గ్రామానికి చెందిన ఫాతిమా బేగం అనే మహిళ మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. మంతటి గ్రామానికి చెందిన ట్రాలీ ఆటో అదే గ్రామానికి చెందిన కూలీలను తీసుకొని పొలానికి వెళ్తుండగా ఆలయం సమీపంలో కేఎల్ఐ కాల్వ మలుపు వద్ద అదుపుతప్పి కాలువలో పడింది. దీంతో మహిళ మృతి చెందగా, పది మందికి గాయాలైనట్లు తెలుస్తున్నది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## ఆగిన గుండె

**సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్**

**తెలంగాణ బ్యూరో :** ఓ వ్యక్తికి సీపీఆర్ చేసి కానిస్టేబుల్ ప్రాణాలు కాపాడాడు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ రంగలీల మైదానంలోని రావణవధ కార్యక్రమంలో జరిగిన తోపులాటలో ఓ యువకుడు హార్ట్ ఎటాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే గమనించిన ఓ కానిస్టేబుల్ సీపీఆర్ చేసి అతని ప్రాణాలు కాపాడాడు. సకాలంలో స్పందించి సీపీఆర్ చేసి ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్‌ను పలువురు అభినందించారు.



## దుర్గాభవానీ మాతకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**దేవరకొండ :** చింతపల్లి మండలంలో దసరా, నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శివాలయ ప్రాంగణం వద్ద ఆదివారం దుర్గాభవానీ మాత పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మ అనుగ్రహంతో ప్రజలు సిరి సంపదలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల అధ్యక్షుడు నాగభూషణం, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ భవానీపవన్‌కుమార్, వైస్ ఎంపీపీ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచులు గిరి, సదనంద్, గోవర్ధన్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రిషిత మణిరాజ్ అన్నచెల్లెలను సన్మానించి ఎమ్మెల్సీ

**రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన లక్కం రిషిత లక్కం మణిరాజ్ ఎవరెస్ట్ శిఖరం ఎక్కిన సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సన్మానించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని అభినందించారు.



## మంత్రికి కాంగ్రెస్ నాయకుల ఆతిథ్యం

- ఇంటికి వెళ్లి దసరా పండుగ శుభాకాంక్షలు
- తెలియజేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం :** విజయదశమి పర్వదినం సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలువురు నాయకుల ఇళ్లకు ఆత్మీయ అతిథిగా వెళ్లారు. నాయకుల ఇళ్ల వద్ద కాసేపు కాలక్షేపం చేశారు. పండుగ వేళ అనుకోని అతిథిగా శీనన్న రావడంతో నాయకులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆనందాలకు అవధులు లేవు. వారి కుటుంబ సభ్యుల్లోని ప్రతిఒక్కరినీ పలరిస్తూ మంత్రి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అశ్వారావుపేటలో కాంగ్రెస్ నాయకుడు జూపల్లి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆలపాటి రాము, ఖమ్మం రూరల్ మండలంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ధరావత్ రామ్మూర్తి నాయక్, కూసుమంచి మండలంలో దండ్యాల లక్ష్మణ రావు ఇంటికి వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.



## విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేసిన ఐసీఐ

**పెద్దపల్లి :** ఐసీఐ కరీంనగర్ ప్రేరణ ఆధ్వర్యంలో గతేడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించింది. ఆదివారం పెద్దపల్లి పట్టణములోని అరబిందో కాకతీయ సెకండరీ పాఠశాలకు చెందిన కుమారి ప్రణవికి ప్రశంసాపత్రంతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 'ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి'

**ముస్తాబాద్ :** సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో వానకాలం పంట వరి కోతలు ప్రారంభమయ్యాయి. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ఆరబోసుకున్నారు. కొంతమంది రైతులు చేసేదేమి లేక ధాన్యాన్ని వర్ష ప్రభావం దృశ్య రైస్ మిల్లులకు క్వింటాలుకు రూ.1900నుంచి రూ.1850 అమ్ముకుంటున్నారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.





# ఎండతో ఆరోగ్యానికి అండ

శరీర ఆరోగ్యానికి విటమిన్లు చాలా అవసరం. వాటిని పొందాలంటే రకరకాల ఆహారపదార్థాలు తినాలి. అయితే, విటమిన్ –డి మాత్రం ఆహారంలోనే కాదు.. ఉచితంగా కూడా లభిస్తుంది. ఉదయం పూట సూర్యరశ్మి నుంచి డి – విటమిన్ పొందొచ్చని అందరికీ తెలుసు. కానీ, ఉచితంగా వచ్చే ఆ విటమిన్ కూడా సరిగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు చాలామంది. ప్రస్తుత రోజుల్లో చూస్తే.. సూర్యుడి బారి నుంచి తప్పించుకోవాలనే చూస్తున్నారే తప్ప.. అందువల్ల జరిగే ప్రయోజనం గురించి ఆలోచన చేయట్లేదు. ఇలా నిర్లక్ష్యం చేస్తే.. డి – విటమిన్ లోపిస్తుంది. దానివల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ఈ అంశం గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే ఇది చదివేయండి.




విటమిన్– డి ఎముకల్ని దృఢంగా ఉంచుతుంది. కొన్ని క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. ఇన్ని లాభాలున్నా భారతీయులకు మాత్రం డి – విటమిన్ లోపం ఉంటోందని స్టడీలో తేలింది. ప్రతి నలుగురిలో ముగ్గురికి విటమిన్–డి లోపం ఉంటోంది. పోయినేడాది ఓ సర్వేలో దాదాపు 76 శాతం మంది విటమిన్–డి లోపంతో బాధపడుతున్నారని తేలింది. అందులో ముఖ్యంగా 25 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వాళ్లేనట.

### డిప్రెషన్ డి కారణమా?


ఇటీవల జరిగిన ఓ అధ్యయనం ప్రకారం విటమిన్ – డి లోపం డిప్రెషన్ కు దారి తీస్తుందట. డిప్రెషన్‌తో బాధపడుతున్న వ్యక్తుల రక్తంలో విటమిన్ – డి తక్కువగా కలిగి ఉంటారని పరిశోధనలో తేలింది. విటమిన్ – డి అందిన తర్వాత వారి మానసిక స్థితిలో మెరుగుపడిందని ఈ అధ్యయనం తెలిపింది. ఫంక్షనల్ న్యూట్రిషనిస్ట్ ముగ్ధ ప్రధాన్,సీఈఓ, స్థాపకుడు, ఐత్రైవ్ ప్రకారం, డిప్రెషన్ లో ఉన్న వారి పరిస్థితిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా డిప్రెషన్ కు అనేక కారణాలున్నప్పటికీ విటమిన్ డి లోపం వల్ల అది దీర్ఘ కాలంలో తీవ్రమైన సమస్యగా మారే ప్రమాదం ఉంది. గర్భధారణ సమయంలో విటమిన్ డి స్థాయిలు తక్కువ ఉండడం.. ప్రసవానంతరం ఎదురయ్యే పరిస్థితులతో ముడిపడి ఉండవచ్చని స్టడీలు చెప్తున్నాయి. ఇది ప్రసవం తర్వాత కొన్ని వారాలు లేదా నెలల వరకు ఆ తల్లులను ప్రభావితం చేస్తుంది. విటమిన్ డి లోపం దీర్ఘకాలిక వెన్నుపాము గాయాలు, స్ట్రోక్, మల్టిపుల్ స్క్లెరోసిస్ కు దారి తీయవచ్చు. ఇది వివిధ మానసిక ఆరోగ్య పరిస్థితులపైనా ప్రభావం చూపుతుంది.

### ఈ సమస్యలన్నీ లోపం వల్లే..

ఒకవేళ ఈ విటమిన్ లోపిస్తే కండరాల బలహీనత, కీళ్ల నొప్పులు, అలసట, ఆందోళన, ఒత్తిడి, జుట్టు రాలడం, దీర్ఘకాలిక జీర్ణ సంబంధిత సమస్యలు.. వంటివి వచ్చే అవకాశం ఉంది. అలాగే చిరాకుగా ఉంటుంది. శక్తిని కోల్పోయినట్లు అనిపిస్తుంది. వీటితో పాటు ఒళ్లు నొప్పులు, చర్మం పొడిబారడం, దురదగా అనిపించడం, జుట్టు రాలి పోయే సమస్యలు తలెత్తుతాయి. ఇమ్యూనిటీ తగ్గుతుంది. ఫలితంగా జలుబు, దగ్గు,జ్వరం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయి. నిద్రలేమికి ఇది కూడా ఒక కారణం. డి – విటమిన్ లోపం ఉన్న వారు పదే పదే అనారోగ్యం బారిన పడుతుంటారు. విటమిన్ డి స్థాయిలు మానసిక ఆరోగ్యంపైనా తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అంతేకాదు.. కొన్ని రకాల క్యాన్సర్‌లకు కూడా కారణమవుతుంది. దీర్ఘకాలిక వ్యాధులైన అధిక రక్తపోటు, గ్లూకోజ్ స్థాయిల నియంత్రణ, గుండె జబ్బులు, అతిసారం, మూత్రాశయ సమస్యలు, ఏకాగ్రత లేకపోవడం కారణంగా సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.

### కాసేపు ఎండలో...

సూర్యరశ్మి నుంచి మన శరీరానికి అధిక మొత్తంలో విటమిన్ 'డి' అందుతుంది. దానివల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే నాడీ, కండరాల ఆరోగ్యానికి అవసరం. అంతేకాదు.. రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. కాబట్టి రోజూ ఉదయాన్నే సూర్యకాంతిలో కనీసం పదిహేను నిమిషాలైనా నిలబడమని నిపుణుల మరీ మరీ చెప్తున్నారు. ఆ విటమిన్ పొందడానికి ఏవేవో ప్రయత్నాలు చేయక్కర్లేదు. సరైన ఫుడ్, సన్‌లైట్ ద్వారా తెచ్చుకుంటే సరిపోతుంది. లేదా డాక్టర్ సలహా మేరకు సప్లిమెంట్స్ కూడా తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, అంతదాకా ఎందుకులే అనుకుంటే.. పైన చెప్పినట్టు ఫాలో అయిపోవచ్చు.



### ఈ ఫుడ్ తీసుకోవాలి

* ఆవు పాలలో విటమిన్ 'డి' ఎక్కువగా ఉంటుంది. రోజుకు ఒక గ్లాసు ఆవు పాలు తాగడం వల్ల రోజుకి 20 శాతం ఈ విటమిన్ శరీరానికి అందుతుంది.
* పెరుగులో కూడా ప్రొటీన్లతో పాటు 'డి' విటమిన్ ఎక్కువగా ఉంటుంది. కాకపోతే బయటి నుంచి తెచ్చుకోకుండా ఇంట్లోనే పెరుగు తయారుచేసుకుని తీసుకోవడం బెటర్.
* పుట్టగొడుగులు ఎండలోనే పెరుగుతాయి. కాబట్టి వీటిలో విటమిన్ 'డి' స్థాయులు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. దీంతో పాటు బి1, బి2, బి5, కాపర్.. వంటి పోషకాలు కూడా పుట్టగొడుగుల్లో అధికంగా ఉంటాయి.
* కమలాఫలంలో విటమిన్ సి, డిలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇమ్యూనిటీని పెంచుతాయి.
* విటమిన్ 'డి' అధికంగా లభించే పదార్థాల్లో ఓట్స్ కూడా ఒకటి.
* గుడ్డు పచ్చసొనలో విటమిన్ 'డి' తో పాటు ప్రొటీన్లు, కొవ్వులు కూడా ఎక్కువగానే ఉంటాయి. కాబట్టి రోజుకు ఒక పచ్చసొన కంటే ఎక్కువ తీసుకోకూడదట!
* చేపల్లోనూ విటమిన్ 'డి' స్థాయులు ఎక్కువే. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్లు, ఫాస్ఫరస్.. వంటి పోషకాలు సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తాయి.

# మాన్‌సూన్ వెడ్డింగ్‌కి.. ఈ చీరలు బెటర్

వేడుకలకు సీజన్‌తో పనేముంది? ఎప్పుడైనా ఏదో ఒక వేడుక జరుగుతూనే ఉంటుంది. కానీ, వాటికి వెళ్లాలంటే మాత్రం ఎలాంటి బట్టలు వేసుకోవాలి? అనేది పెద్ద ప్రశ్న. ఎందుకంటే అన్నికాలాలకు ఒకేలాంటి బట్టలు వేసుకోవడం కష్టమైన పని. కాలానుగుణంగా ధరిస్తేనే కంఫర్ట్‌గా ఉంటుంది. మామూలుగా వేడుకలకు వెళ్లే వాళ్లు, ముఖ్యంగా పెండ్లిళ్లకు వెళ్లేవాళ్లు పట్టుచీరలకే ఓటేస్తారు. మరి వానాకాలంలో ఎలాంటి చీరలు కట్టుకుంటే బెటర్ అంటే.. పట్టుచీరలు కష్టం. కాస్త తడిచినా అసౌకర్యంగా ఉంటుంది. కాబట్టి సరైన దుస్తులు వేసుకుంటే ఆ సౌకర్యమే వేరు. అవేంటో తెలుసుకుందాం.



షిఫాన్... చాలా తేలికగా, కాస్త పలుచగా ఉండే ఫ్యాబ్రిక్. మెత్తగా, లైట్ వెయిట్‌తో ప్రత్యేకంగా, చూడటానికి హుందాగా ఉంటుంది. డ్రెస్సులు, స్కర్టులకు ఈ క్లాత్ చాలా బాగా సెట్ అవుతుంది. దాంట్లో చాలా రంగులు, ప్యాటర్న్స్ ఉంటాయి.

కాటన్... ఒక సాంప్రదాయ, క్లాసిక్ ఫ్యాబ్రిక్. ఇది కూడా చాలా తేలికగా, సౌకర్యంగా ఉంటుంది. డ్రెస్సులు, సూట్లకు కూడా బాగుంటుంది. కాటన్‌లో చాలా రకాల అల్లికలుంటాయి. వేడిని, తేమని తట్టుకుంటాయి.

లెనిన్... ఇది కాటన్ లాగే తేమను బాగా పీల్చుకుంటుంది. ఇది స్టైలిష్ లుక్ ఇస్తుంది. చీర కట్టుకున్నా, డ్రెస్ అయినా బాగుంటుంది.ఇది చూడటానికి చాలా రిచ్ గా కనిపిస్తుంది. అలాగే సౌకర్యంగానూ ఉంటుంది. రేయాన్ ఫ్యాబ్రిక్ కూడా స్టైలిష్ గా ఉంటుంది.

# ఆహారాన్ని గొడుగుతో కప్పేద్దాం!



'ఫుడ్ కవర్'... మీల్స్, టీ, స్నాక్స్ ఏ ఫుడ్ అయినా తినగా మిగిలిపోతే.. దాన్ని అలానే వదిలేయలేం కదా. మూతతో, క్లాత్‌తో కవర్ చేస్తుంటాం. కానీ, ఒక్కోసారి అలా కవర్ చేయడం వల్ల గాలి ఆడక అవి పాడైపోతాయి. అలాగని కవర్ చేయకపోతే.. ఈగలు ముసురుతుంటాయి. ఆ ఆహారాన్ని తినలేం కదా! ఈ సమస్యకు చెక్ పెట్టేందుకే ఈ ఫుడ్ కవర్లు. చూడ్డానికి గొడుగులా ఉన్న ఈ ఫుడ్ కవర్.. వాడడం చాలా తేలిక. గొడుగును వాడినట్టే వాడితే సరి. డైనింగ్ టేబుల్ మీద, ఫ్లోర్ మీద ఎక్కడైనా దీన్నిపెట్టొచ్చు. ఒకవేళ మాసిపోయినా కూడా శుభ్రపరచడం ఈజీనే. పైగా మడిచే సౌకర్యం ఉంటుంది. కాబట్టి వెకేషన్లకు వెళ్లినా వెంట తీసుకెళ్లొచ్చు.

### వచ్చే వారం హ్యుందాయ్‌తో పాటు

# మరో 2 పబ్లిక్ ఇష్యూలు



**న్యూఢిల్లీ:** మార్కెట్‌లో ఐపీఓ సందడి వచ్చే వారమూ కొనసాగనుంది. ఇన్ని రోజులూ సంఖ్యాపరంగా ఐపీఓల సందడి నెలకొనగా.. ఈ సారి అతిపెద్ద హ్యుందాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూకు వస్తుండడంతో మదుపర్లలో ఆసక్తి నెలకొంది. దీంతో పాటు ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో రెండు కంపెనీలు సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. మరో మూడు కంపెనీలు వచ్చేవారం నమోదు కాబోతున్నాయి. ఆటో మొబైల్ కంపెనీ హ్యుందాయ్ మోటార్ మార్కెట్ నుంచి రూ.27 వేల కోట్లు మేర సమీకరించబోతోంది. అక్టోబర్ 15న ప్రారంభమై 17న ముగియనుంది. 22న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు కాబోతోంది. ఐపీఓలో భాగంగా ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించారు. కనీసం 7 షేర్లు (లాట్) కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో వస్తున్న అతిపెద్ద ఐపీవో కావడంతో మదుపర్లలో ఆసక్తి నెలకొంది.

ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో లక్ష్య పవర్‌టెక్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 16న ప్రారంభమై 18న ముగియనుంది. రూ.50 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.171-180గా నిర్ణయించింది. ఒక లాట్ కింద కనీసం 800 షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఎస్ఎంఈ కేటగిరీకి చెందిన ఫ్రెషరా ఆగ్రో ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ ఐపీఓ సైతం అక్టోబర్ 17న ప్రారంభమై 21న ముగియనుంది. ధరల శ్రేణిని రూ.110-116గా కంపెనీ నిర్ణయించింది.

మెయిన్ బోర్డు కేటగిరికి చెందిన గరుడ కనస్ట్రక్షన్ అక్టోబర్ 15న లిస్టింగ్ కానుంది. సబ్‌స్క్రిప్షన్‌లో భాగంగా 7.55 రెట్లు బిడ్లు అందుకుంది. ఇక ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో ప్రణీక్ లాజిస్టిక్స్, శివ్ టెక్స్‌మ్ లిమిటెడ్ ఐపీఓలు కూడా వచ్చే వారమే లిస్టింగ్ కాబోతున్నాయి.

## సమ్మె ఎఫెక్ట్.. 17 వేల మంది ఉద్యోగులపై వేటు వేసిన బోయింగ్ సంస్థ




**న్యూఢిల్లీ:** విమానయాన దిగ్గజ సంస్థ బోయింగ్ సంచలన నిర్ణయం తీసుకుంది. భారీ స్థాయిలో ఉద్యోగుల్ని తొలగించింది . సంస్థలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 10 శాతం మందికి ఉద్వాసన పలికింది. ఈ మేరకు సంస్థ సీఈవో ఉద్యోగులకు ఈమెయిల్ పంపారు. సియాటెల్ ప్రాంతంలో 33,000 మంది కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో 737, 767, 777 జెట్‌ల ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. ఈ సమ్మె కారణంగా సంస్థ మూడో త్రైమాసికంలో 5 బిలియన్ డాలర్ల నష్టం చవిచూసింది. ఈ విషయాన్ని బోయింగ్ సంస్థ వెల్లడించింది. ఈ నష్టాలను పూడ్చుకునేందుకు ఉద్యోగుల తొలగింపు చేపట్టింది. ఏకంగా 17 వేల మందిపై వేటు వేసింది.

## గూగుల్‌లో జాబ్ కోసం ఇవి తప్పనిసరి: సుందర్ పిచాయ్



**న్యూఢిల్లీ:** గూగుల్ సంస్థలో ఉద్యోగం చేయాలని చాలామంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కలలు కంటారు. అయితే కంపెనీలో జాబ్ తెచ్చుకోవాలంటే.. ఎలాంటి స్కిల్స్ ఉండాలనే విషయాన్ని సీఈఓ సుందర్ పిచాయ్ వెల్లడించారు. ది డేవిడ్ రూబెన్‌స్టెయిన్ షో, పీర్ టు పీర్ కన్వర్షేషన్స్‌లో సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.. గూగుల్ కంపెనీలో జాబ్ కావాలంటే మారుతున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకుని కావలసిన నైపుణ్యం, అడాప్టబుల్ వంటివి పెంపొందించుకోవాలి. ఎప్పటికప్పుడు వేగంగా.. టెక్నాలజీకి అనుకూలంగా మారే సూపర్ స్టార్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల కోసం కంపెనీ ఎప్పుడూ అన్వేషిస్తూ ఉంటుందని అన్నారు.

క్రియేటివిటీ, ఇనోవేషన్స్ వంటి వాటిని పెంపొందించడంలో గూగుల్ కంపెనీ కీలక పాత్ర పోషిస్తుంది. ఉచిత భోజనాన్ని అందించే కంపెనీ సంప్రదాయాన్ని గురించి పిచాయ్ వివరిస్తూ.. ఇది సమాజాన్ని నిర్మించడంలో, కొత్త ఆలోచనలను రేకెత్తించడంలో సహాయపడుతుందని అన్నారు. గూగుల్ కంపెనీలో సుందర్ పిచాయ్ ప్రారంభ రోజులను గురించి కూడా వెల్లడించారు. కేఫ్‌లో ఊహించని సంభాషణలు ఎలా ఉత్తేజకరమైన ప్రాజెక్ట్‌లకు దారితీస్తాయో గుర్తుచేసుకున్నారు. టెక్ ప్రపంచం సవాళ్లతో కూడుకున్నదిగా ఉన్నప్పటికీ.. ప్రతిభావంతులకు గూగుల్ గమ్యస్థానంగా నిలుస్తుందని పిచాయ్ పేర్కొన్నారు.

2024 జూన్ నాటికి గూగుల్ కంపెనీలో 1,79,000 మంది ఉన్నట్లు వెల్లడించారు. టెక్ పరిశ్రమ అంతటా ఉద్యోగులను తొలగిస్తున్న తరుణంలో గూగుల్‌లో ఉద్యోగం పొందటం కొంత కష్టమని అన్నారు. మాజీ గూగుల్ రిక్రూటర్ నోలన్ చర్చ్ కూడా నియామక ప్రక్రియపై గురించి వివరించారు. గూగుల్ సంస్థ విలువలను, మిషన్‌ను అర్థం చేసుకోవడానికి సంబంధించిన ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ.. ఇంటర్వ్యూలకు బాగా సిద్ధం కావాలని అభ్యర్థులకు సూచించారు.

## ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్ కొత్త రూల్స్

**న్యూఢిల్లీ:** ఐసీఐసీఐ బ్యాంక్ తన క్రెడిట్ కార్డ్ నియమాలలో గణనీయమైన మార్పులు చేసింది. వివిధ కార్డ్ కేటగిరీల్లో రివార్డ్ పాయింట్‌లు, లావాదేవీల రుసుములు, ప్రయోజనాల్లో ఈ మార్పులు ఉన్నాయి. బీమా, యుటిలిటీ బిల్లులు, ఇంధన సర్‌ఛార్జ్‌లు, కిరాణా కొనుగోళ్లపై ప్రయోజనాలను తగ్గించడమే కాకుండా విమానాశ్రయ లాంజ్‌లను ఉపయోగించడం కోసం ఖర్చు పరిమితిని కూడా ఐసీఐసీఐ బ్యాంక్ రెట్టింపు చేసింది. కొత్త మార్పుల గురించి తెలియజేస్తూ ఐసీఐసీఐ బ్యాంక్ తన క్రెడిట్ కార్డ్ కస్టమర్‌లకు మెసేజ్‌లు పంపింది.




**మారిన రూల్స్ ఇవే..**

క్రెడిట్ కార్డ్ వినియోగానికి సంబంధించి బ్యాంక్ అనేక నిబంధనలను మార్చింది. క్రెడిట్ కార్డుల ద్వారా స్కూల్, కాలేజీ ఫీజులు చెల్లించే లావాదేవీల రుసుమును కూడా పెంచింది. కొత్త నిబంధనలు బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లన్నింటికీ వర్తిస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం, క్రెడ్, పేటీఎం, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్-పార్టీ చెల్లింపు యాప్‌ల ద్వారా ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించి పాఠశాల లేదా కళాశాల ఫీజులు చెల్లించినట్లయితే, 1 శాతం లావాదేవీ రుసుము వసూలు చేస్తారు. ఈ రుసుమును నివారించాలనుకుంటే నేరుగా పాఠశాల/కళాశాల వెబ్‌సైట్‌లో లేదా పీఓఎస్ మెషీన్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. బ్యాంక్ లావాదేవీల రుసుములను పెంచడమే కాకుండా అనేక ప్రయోజనాలను కూడా తొలగించింది. క్రెడిట్ కార్డ్‌ల ద్వారా చేసిన యుటిలిటీ, బీమా చెల్లింపులపై లభించే రివార్డ్‌లను బ్యాంక్ తగ్గించింది. ప్రీమియం కార్డుదారులకు, రివార్డ్ పాయింట్ల పరిమితి నెలకు రూ. 80,000 కాగా, ఇతర కార్డుదారులకు ఈ పరిమితి రూ.40,000.

# హర్మన్‌ప్రీత్ శ్రమంతా వృధా..

### ఉత్కంఠ పోరులో ఓడిన భారత్



**షార్జా:** మహిళల టీ20 వరల్డ్ కప్ సెమీస్ రేసులో కీలక మ్యాచ్‌లో భారత జట్టు పోరాడి ఓడింది. హ్యాట్రిక్ విజయాలతో జోరుమీదున్న ఆస్ట్రేలియాకు బ్రేకులు వేయలేకపోయింది. భారీ ఛేదనలో ఓపెనర్లు షఫాలీ వర్మ(20), స్మృతి మంధాన(6)లు విఫలమైనా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(54 నాటౌట్) ఆఖరి దాకా పోరాడింది. ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ దీప్తి శర్మ(29)తో 63 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గెలుపు దిశగా నడిపింది. అయితే.. ఆసీస్ బౌలర్లు పుంజుకొని ఆఖర్లో వరుసగా వికెట్లు తీశారు. దాంతో, టీమిండియాకు ఓటమి తప్పలేదు. 9 పరుగుల తేడాతో గెలుపొందిన ఆస్ట్రేలియా సెమీస్ బెర్తుకు మరింత చేరువైంది.

డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా ఛేదనలో భారత జట్టు కీలక వికెట్లు కోల్పోయింది. ఆరంభం అదిరినా ఆసీస్ బౌలర్లు పుంజుకోవడంతో టీమిండియా కష్టాల్లో పడింది. పవర్ ప్లేలో దంచికొడతారనుకుంటే ఓపెనర్లు షఫాలీ వర్మ(20), స్మృతి మంధాన(6)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. దాంతో, మరోసారి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(9), జెమీమా రోడ్రిగ్స్(16)లు ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశారు. కానీ, మేగన్ షట్ వేసిన ఆరో ఓవర్లో జెమీమా భారీ షాట్ ఆడి గార్డ్‌నర్ చేతికి చిక్కింది. దాంతో, 47 పరుగుల వద్ద టీమిండియా మూడో వికెట్ పడింది.

ఆ దశలో దీప్తి శర్మ(29), కౌర్‌లు అద్భుతంగా ఆడి నాలుగో వికెట్‌కు 63 పరుగులు భాగస్వామ్యంతో ఆశలు రేపారు. అయితే.. మొలినెక్స్ ఈ జోడీని విడదీసింది. ఆ తర్వాతి ఓవర్లో రీచా ఘోష్()ను ఫొబే లిచ్‌ఫీల్డ్ మెరుపు త్రోతో రనౌట్ చేసింది. అయినా సరే.. హర్మన్‌ప్రీత్ పట్టు వదల్లేదు. 18వ ఓవర్లో రెండు బౌండరీలు.. 19వ ఓవర్లో పూజా వస్త్రాకర్(), ఆమె చెరొక ఫోర్‌తో సమీకరణాలు మార్చేశారు. ఆఖరి ఓవర్లో భారత జట్టు విజయానికి 14 పరుగులు అవసరం కాగా.. అనాబెల్ సథర్‌లాండ్ బంతి అందుకుంది. తొలి బంతికి కౌర్ సింగిల్ తీసింది. అయితే.. రెండో బంతికి పూజా బౌల్డ్ అవ్వగా.. అరుంధతి రెడ్డి రనౌట్‌గా వెనుదిరింగిగింది. ఆ తర్వాత శ్రేయాంక పాటిల్ రనౌట్..

**మెరిసిన హ్యారిస్, పెర్రీ**

టాస్ గెలిచిన విధ్వంసక బ్యాటింగ్ లైనప్ కలిగిన ఆసీస్‌ను 150 లోపే కట్టడి చేసింది. పవర్ ప్లేలోనే రేణుకా సింగ్(224) విజృంభణతో ఒత్తిడిలో పడిన కంగారూ జట్టు.. వందకొట్టడం



కష్టమే అనిపించింది. కానీ.. భారత బౌలర్ల లయను దెబ్బతీస్తూ గ్రేస్ హ్యారిస్(40), తహ్లియా మెక్‌గ్రాత్(32)లు బౌండరీలు సాధించారు.

హ్యారిస్ జతగా ఎలీసా పెర్రీ(32)లు దూకుడుగా ఆడింది. భారీ షాట్లతో విరుచుకుపడిన ఈ ఇద్దరూ స్కోర్ బోర్డును ఉరికించారు. అయితే.. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని దీప్తి శర్మ(228) డగౌట్ పంపి ఆసీస్ జోరుకు కళ్లెం వేసింది. బౌలింగ్ ఒక్కటే కాదు ఫీల్డింగ్‌లోనూ అదరగొట్టిన టీమిండియా కంగారూలను నిలువరించగలిగింది. ముఖ్యంగా ఆల్‌రౌండర్ రాధా యాదవ్ రెండు సూపర్ క్యాచ్‌లతో మెరిసింది.

## సంజు గురించి గంభీర్ ఆనాడే చెప్పాడు: ఆకాశ్ చోప్రా

**హైదరాబాద్:** ఉప్పల్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో టీమ్ఇండియా రికార్డు విజయాన్ని సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. భారత బ్యాటర్ల విజృంభణ, మరీ ముఖ్యంగా సంజు శాంసన్ వీరోచిత ఇన్నింగ్స్(111, 47 బంతుల్లో)తో భారత్ 297 పరుగుల స్కోర్ చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా, భారత బౌలర్ల దూకుడు ప్రదర్శనతో 164 పరుగులకే కుప్పకూలింది. ఈ నేపథ్యంలో సంజు నాక్ గురించి భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. అతడు గొప్ప బ్యాటర్ అని నాలుగేళ్ల క్రితం భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన ట్వీట్‌ను క్రికెట్ అభిమానులకు గుర్తు చేశాడు.

'సంజు ఇన్నింగ్స్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి. తన అద్భుత ప్రదర్శనతో అభిమానులను అబ్బుర పరిచాడు. సంజు 'ఒక గొప్ప వికెట్ కీపర్ మాత్రమే కాదు.. గొప్ప బ్యాటర్ కూడా' అని గంభీర్ నాలుగేళ్ల క్రితం సంజుని ఉద్దేశించి ట్వీట్ చేశాడు. అయితే నీ కెరీర్‌కి గౌతీ ట్వీట్‌నే స్ఫూర్తిగా తీసుకుని మంచి ప్రదర్శనలు ఇస్తూ ఉండు అని నేను సంజుని ఇంటర్వ్యూ చేసినప్పుడు చెప్పాను.సంజుకి గంభీర్ పెద్ద అభిమాని. ఇప్పుడు అతడికి బ్యాటింగ్‌కి మరోసారి ఫిదా అయి ఉంటాడు. గంభీర్ తన ట్వీట్‌ని సంజు నిజం చేయాలనే ఉద్దేశంతోనే



ఇన్ని రోజులు ఎదురుచూశాడు. లెగ్ స్పిన్నర్ రిషద్ వేసిన పదో ఓవర్లో ఐదు సిక్స్‌ల ప్రదర్శన చూడటానికి రెండు కళ్లు సరిపోలేదు. కెరీర్‌లో వరుస వైఫల్యాలను ఎదుర్కొంటున్నప్పటికీ భారత జట్టు మేనేజ్‌మెంట్ సంజుకి మద్దతుగా నిలిచింది. కెప్టెన్, కోచ్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని శాంసన్ వృథా చేయలేదు. యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పడుతున్న ఈ నేపథ్యంలో సంజు సెంచరీ చేయడం సానుకూల అంశం' అని సంజుని ప్రశంసించాడు ఆకాశ్. ఇదిలా ఉండగా, 47 బంతుల్లో 111 పరుగులు చేసి టీ20 క్రికెట్‌లో సెంచరీ సాధించిన తొలి వికెట్ కీపర్-బ్యాటర్‌గా నిలిచాడు శాంసన్. టీ20ల్లో మొదటి సెంచరీ సాధించిన అతడు.. రోహిత్‌శర్మ తర్వాత వేగవంతమైన (40 బంతుల్లో) శతకం చేసిన భారత బ్యాటర్‌గా ఘనతను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

## పాక్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం..

### ఇంగ్లండ్‌తో రెండో టెస్టుకు బాబర్ అజామ్‌పై వేటు..!

**ముల్తాన్:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో మొదటి ఇన్నింగ్స్‌లో 556 పరుగుల భారీ స్కోర్ సాధించి కూడా ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో ఓటమిపాలైన పాకిస్థాన్ రెండో టెస్టుకు సిద్ధమవుతోంది. మంగళవారం నుంచి ముల్తాన్ వేదికగానే రెండో టెస్టు ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పరువు కాపాడుకోవాలని పాకిస్థాన్ భావిస్తోంది. అందుకే జట్టు కూర్పు విషయంలో సెలక్షన్ కమిటీ చాలా సీరియస్‌గా ఉంది.

ఈ క్రమంలో పాక్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్‌ను జట్టు నుంచి తప్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తొలి టెస్టు ఓటమి అనంతరం పాకిస్థాన్ టెస్టు కెప్టెన్ షాన్ మసూద్, కోచ్ గిలెస్పీ బాబర్ అజామ్‌కు మద్దతు ఇచ్చారు. కానీ సెలక్షన్ కమిటీలో మిగిలిన సభ్యులు బాబర్ అజామ్‌కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలీందార్, ఆఖిబ్ జావెద్, అజర్ అలీలు బాబర్‌ను తప్పించాలని సిఫార్సు చేసినట్లు తెలిసింది.

2022 డిసెంబర్ తర్వాత నుంచి బాబార్ అజామ్ టెస్టుల్లో కనీసం హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ముల్తాన్ వేదికగా జరిగిన ఫ్లాట్ పిచ్‌పై కూడా రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 35



పరుగులే చేశాడు. 2022 నుంచి 10 టెస్టులు ఆడిన బాబర్ 27.73 సగటుతో 527 పరుగులు చేశాడు. ఓవరాల్‌గా 55 టెస్టుల్లో 43.92 సగటుతో 3997 పరుగులు చేశాడు. కాగా, బాబర్ అజామ్ ఇటీవల పరిమిత ఓవర్ల ఫార్మాట్ కెప్టెన్సీ నుంచి కూడా తప్పుకున్నాడు.

## భారత జట్టుకు ఎప్పటికీ అలాంటి పరిస్థితి రానేరాదు



### కివీస్ ప్రధాన కోచ్ గ్యారీ


**న్యూఢిల్లీ:** టీమ్ఇండియా వరుస సిరీస్‌లతో బిజీబిజీగా ఉంటోంది. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. మరో మూడు రోజుల్లో న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను ఆడనుంది.

ఇప్పటికే ఇరు జట్ల స్క్వాడ్‌లను ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్ స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను వైస్‌కెప్టెన్‌గా ఎంపిక చేసింది. సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీకి అవకాశం దక్కలేదు. అతడి గాయం మళ్లీ తిరగబెట్టడంతో విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయించింది. ఫిట్‌నెస్ సాధిస్తే రంజీ ట్రోఫీ బరిలోకి దిగి తన ఫామ్‌ను చాటుకొనేందుకు అవకాశం ఉంది. వచ్చే నెల మూడోవారం నుంచి ఆసీస్ పర్యటనకు టీమ్ఇండియా వెళ్లనుంది. అయితే, ఒక బౌలర్ లేనంత మాత్రాన భారత్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని న్యూజిలాండ్ కోచ్ గ్యారీ స్టీడ్ వ్యాఖ్యానించాడు. కేవలం ఒకరిద్దరిపైనే ఆధారపడే పరిస్థితి టీమ్ఇండియాకు రానేరాదని స్పష్టం చేశాడు.

'ఒకవేళ టాప్ బౌలర్ ఎవరైనా గాయం కారణంగా దూరమైతే భారత్‌కు వచ్చే నష్టమేం లేదు. ఇతర జట్ల మాదిరిగా తీవ్ర ప్రభావం ఉండనే ఉండదు. కొత్తగా ఎవరు వచ్చినా పరిస్థితులకు తగ్గట్టు మారిపోతారు. త్వరగా అలవాటు చేసుకుని నాణ్యమైన ప్రదర్శన చేస్తారు. అందుకే చాలా మంది క్రికెటర్లు టెస్టుల్లోకి అడుగు పెట్టగలిగారు. భారత్ బ్రాండ్ క్రికెట్‌తో ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా నిలిచింది. తప్పకుండా మాకు కఠిన సవాల్ తప్పదని భావిస్తున్నాం. అందుకు తగ్గట్టుగానే సిద్ధమవుతున్నాం" అని స్టీడ్ వెల్లడించాడు.

**టిమ్ సౌథీ విషయంలో..**

భారత్ టెస్టు సిరీస్ కోసం జట్టు ప్రకటనకు ముందు తన కెప్టెన్సీకి టిమ్ సౌథీ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు భారత్ తొలి టెస్టుకు అందుబాటులో ఉండటంపై అనుమానాలు నెలకొన్నాయి. వాటిపై స్టీడ్ స్పందించాడు. 'కెప్టెన్సీకి రాజీనామా చేయక ముందు టీమ్‌తో మాట్లాడాను. ఈ పాత్రలో అత్యుత్తమంగా రాణించలేకపోతున్నానని చెప్పాడు. సారథిగా జట్టును నడిపించడం కోసం చాలా కష్టపడ్డాడు. ఆ సమయంలో తాను మిస్ అయినదానిని తిరిగి పొందేందుకు మళ్లీ ప్రయత్నిస్తున్నాడు. తప్పకుండా నాణ్యమైన బౌలింగ్‌తో అదరగొడతాడనే నమ్మకంతో ఉన్నాం. గతంలో భారత్ వేదికగా ఆడిన అనుభవం అతడికి ఉంది. బౌలింగ్ కోచ్ జాకబ్ ఓరమ్‌తో కలిసి సౌథీ తీవ్రంగా సాధన చేస్తున్నాడు" అని కోచ్ తెలిపాడు.




# రూ.500 కోట్ల క్లబ్‌లోకి 'దేవర'

జూనియర్ ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'దేవర' మూవీ బాక్సాఫీస్ భారీ సక్సెస్ సాధించిన విషయం తెలిసిందే. రిలీజైన రోజు నుంచే కలెక్షన్ల వర్షం కురిపిస్తున్ ఈ మూవీ తాజాగా రూ.500 కోట్ల క్లబ్‌లోకి చేరింది. ఈ విషయాన్ని దేవర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మొదటిరోజు రూ.172 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.243 కోట్ల వసూళ్లను సాధించింది. చాలా రోజుల తర్వాత తారక్ సోలోగా రావడంతో ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. కొరటాల శివ డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. యువసుధా ఆర్ట్స్ పతకంపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ సంయుక్తంగా నిర్మించారు.

## బిగ్‌బాస్ ఫేం అమర్ దీప్ కొత్త సినిమా షురూ

అమర్ దీప్.. సీరియల్స్‌తో బుల్లి తెర ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. బిగ్‌బాస్ షోతో అమర్ దీప్‌కు మంచి క్రేజ్ వచ్చింది. విన్నర్‌గా నిలవాల్సిన అమర్ దీప్.. చివరకు రన్నర్‌గా బయటకు వచ్చేశాడు. బిగ్‌బాస్ ఇంట్లోకి రాక ముందే ఓ స్క్రిప్ట్‌ను ఓకే చేసేశాడు. ఆ సినిమాను సురేఖ వాణి కూతురు సుప్రీతతో కలిసి అమర్ దీప్ తన మొదటి చిత్రంగా ప్రారంభించేశాడు. సుప్రీత, అమర్ దీప్ చిత్రాల ఆల్రెడీ ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుగుతుంది. ఇక ఇప్పుడు అమర్ దీప్ రెండో చిత్రాన్ని ప్రారంభించేశాడు. వరుస ప్రాజెక్టులతో అమర్ దీప్ ఫుల్ బిజీగా ఉంటున్నాడు. తాజాగా అమర్‌దీప్ హీరోగా లిషి గణేష్ కల్లపు హీరోయిన్‌గా పికాక్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద సంతోష్‌రెడ్డి నిర్మాణంలో 'నా నిరీక్షణ' అనే సినిమా రాబోతుంది. ఈ మూవీని సాయి వర్మ దాట్ల డైరెక్ట్ చేస్తున్నాడు. దసరా సందర్భంగా ఈ మూవీ పూజా కార్యక్రమాలు సురేశ్‌బాబు ఆశీస్సులతో జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి దిల్ రాజు క్లాప్ కొట్టగా.. రాజా రవీంద్ర స్క్రిప్ట్ అందజేశారు. నిర్మాత గణపతిరెడ్డి కెమెరా స్విచాన్ చేశారు.





## హీరోయిన్‌తో నారా రోహిత్ ఎంగేజ్‌మెంట్

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తమ్ముడి కొడుకు, హీరో నారా రోహిత్ ఓ ఇంటివాడు కానున్నారు. ప్రతినిధి2 సినిమాలో హీరోయిన్‌గా నటించిన సిరితో నారా రోహిత్ త్వరంలో వివాహం జరుగనుంది. ఆదివారం ఈ జంటకు ఎంగేజ్మెంట్ కూడా జరిగింది. సీఎం చంద్రబాబుతో పాటు కేవలం ఇరు కుటుంబాల సభ్యులు, సన్నిహితులు మాత్రమే ఈ ఎంగేజ్మెంట్‌కు హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. రీల్ లైఫ్‌లో కలిసి నటించిన వీళ్లిద్దరూ.. ఇప్పుడు రియల్ లైఫ్‌లోనూ పార్ట్‌నర్స్ అవుతున్నారు.

# సినిమా



## నెటిజన్లపై అనన్య నాగళ్ల ఫైర్

అనన్య నాగళ్ల.. ఇటీవల ప్లాస్టిక్ వాడద్దంటూ చేసిన ఓ వీడియోపై నెటిజన్లు భిన్నంగా స్పందించారు. ఆ షూ మొదలుపెట్టారు. దీంతో అసహనానికి గురైన అనన్య నెటిజన్లపై సీరియస్ అయ్యింది. రెండు రోజుల క్రితం అనన్య నాగళ్ల స్ట్రా లేకుండా కొబ్బరి బోండాం తాగుతూ ఒక వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. సాధారణంగా తాను స్టీల్ స్ట్రాను తన వెంట తెచ్చుకుంటానని.. అది లేనప్పుడు ఇలా డైరెక్ట్‌గా కొబ్బరి నీళ్లు తాగుతానని చెప్పింది. ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత తగ్గిద్దామని చెప్పింది. దీనిపై చాలామంది పాజిటివ్‌గా రియాక్ట్ అవ్వగా.. కొంతమంది మాత్రం అనన్య నాగళ్లపై విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఆ కామెంట్లు చూసి నొచ్చుకున్న అనన్య నాగళ్ల మరో వీడియోలో తన అసహనాన్ని వ్యక్తం చేసింది. 'ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండని ఓ వీడియో చేశాను.. అందులో తప్పేముంది. చిన్న విషయం చెప్పా.. నచ్చితే చేయండి.. లేకపోతే లేదు.. సింపుల్ కదా అని చెప్పింది'. అని అనన్య ప్రశ్నించింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## నన్ను విదేశీ అమ్మాయి అనుకున్నారు

అదా శర్మ.. 1920 అనే హారర్ మూవీతో హీరోయిన్‌గా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే, ఈ మూవీ షూటింగ్ టైమ్‌లో చాలామంది తనను చూసి విదేశీ నటి అనుకున్నారని పేర్కొంది. తాజాగా ఈ విషయాన్ని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. '1920 సినిమా షూటింగ్ ఎక్కువ భాగం లండన్‌లోనే జరిగింది. అక్కడ ఎండ అనేదే లేదు. దానికి తోడు విపరీతమైన చలి. అప్పుడు నేను బ్లూ లెన్స్ పెట్టుకున్నాను. నన్నలా చూసి చాలామంది నేను విదేశీ అమ్మాయి అనుకున్నారు. నాకసలు హిందీయే రాదని అభిప్రాయపడ్డారు. చాలాకాలం అదే భ్రమలో ఉండిపోయారు. కానీ నేను భారతీయురాలినే, నాకు హిందీ వచ్చు అని ఏనాడూ క్లారిటీ ఇవ్వాలనిపించలేదు. పైగా అప్పట్లో సోషల్ మీడియా అంటేనే అంతగా తెలియదు. ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా లేను' అని పేర్కొంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.